జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి మంగళవారం 4 నవంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు

- మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక
- కల్తీ మద్యం కేసులో జోగి రమేశ్‌ను ఆధారాలతోనే అరెస్ట్ చేశామన్న కొల్లు
- ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే నకిలీ మద్యం తయారీ చేశారని ఆరోపణ
- జోగి రమేశ్, జనార్ధనరావు మధ్య సంబంధాలు బహిరంగమేనని వ్యాఖ్య

**అమరావతి**

కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు- మిగతా3లో

# హిందూజా గ్రూప్‌తో ఒప్పందం కుదిరింది

- లండన్ నుంచి సీఎం చంద్రబాబు ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో హిందూజా గ్రూప్ కీలక ఒప్పందం
- రాష్ట్రంలో రూ.20,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న సంస్థ
- లండన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ
- విశాఖలో 1,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ విస్తరణ
- రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు
- కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఈవీ బస్సుల తయారీ యూనిట్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఇంధన రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందూజా గ్రూప్‌తో రూ.20,000 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ నుంచి ప్రకటించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు స్వచ్ఛ ఇంధన వనరుల అభివృద్ధి వేగవంతం కానుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో హిందూజా గ్రూప్ ఛైర్మన్ అశోక్ పి. హిందూజా, హిందూజా గ్రూప్ యూరప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందూజా, హిందూజా ఇన్వెస్ట్‌మెంట్స్ సీఈవో వివేక్ నందాతో చర్చలు జరపడం ఆనందంగా ఉందని చంద్రబాబు తెలిపారు. - మిగతా3లో



## ట్రక్ బీభత్సం

- 19 మంది దుర్మరణం
- 50 మందికి గాయాలు
- 17కు పైగా వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి
- అతి వేగంతో వచ్చిన డంపర్ ట్రక్ ముందుగా ఓ కారును ఢీకొట్టింది
- ప్రమాద సమయంలో డంపర్ డ్రైవర్ మద్యం సేవించినట్లు సమాచారం.

## అనవసర అంశాలపైనే ప్రసంగాలు’

- ప్రధానిపై ప్రియాంక గాంధీ విసుర్లు!
- రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదు
- ప్రతిపక్ష నేతలు దేశాన్ని, బిహార్‌ను అవమానిస్తున్నారంటూ ప్రధాని మోదీ పదేపదే ఆరోపిస్తున్నారు
- కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి సారించినట్లు కనిపిస్తోంది



## రూ.3వేల కోట్లు కొల్లగొట్టారు

- డిజిటల్ అరెస్టులపై కఠినచర్యలు
- “ఒక్క మనదేశంలోనే ఈ అరెస్టు బాధితుల నుంచి రూ.3వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం
- ఈ నేరగాళ్లు పెచ్చుమీరిపోతారు
- వీటికి అడ్డుకట్టవేసేలా కఠినచర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నాం



## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

- ఆదరణ-3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన
- రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది.
- ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉంది
- ‘బాబాయి గొడ్డలిపోటు’పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదు





## భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు

- ప్రైవేట్‌రంగంలో పరిశోధనలు ప్రోత్సహించేందుకు రూ.లక్ష కోట్లతో నిధి
- విజయాన్ని చూసి గర్విస్తున్నా నని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది
- శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించారు
- ఎన్డీయే అంటే వికాసం.. మహాగఠ్ బంధన్ అంటే వినాశనం
- రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలి


## అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యం




- 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉంది
- ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుంది
- ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నాయి
- ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చు

**అమరావతి**

యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. - మిగతా3లో



## పరిస్థితి దిగజారినప్పుడు కాదు.. ముందుగానే సిద్ధం కావాలి

- ఢిల్లీ వాయు కాలుష్యంపై ‘సుప్రీం’ వ్యాఖ్యలు..!
- పరిస్థితి మరింత దిగజారినప్పుడు మాత్రమే అధికారులు చర్యలు తీసుకోకూడదు
- 37 స్టేషన్లలో తొమ్మిది మాత్రమే నిరంతరాయంగా పని చేస్తున్నాయి
- ఏజెన్సీలు ‘ప్రతిస్పందించడానికి బదులు’గా.. ‘ముందుగానే సిద్ధం’ కావాలని స్పష్టం

# రాష్ట్రంలోని దుర్మార్గాలకు ఆద్యుడు నారా లోకేష్

- రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే రాజకీయ వ్యవస్థ శూన్యం
- నేర స్వభావాన్నే రూల్ ఆఫ్ లా గా నడుపుతున్న కూటమి ప్రభుత్వం
- జోగి రమేష్ అక్రమ అరెస్టు దుర్మార్గం
- చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ కు వికృతరూపం
- ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి
- తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి.
- కూటమి పాలనలో నిర్వచనం మారిన ప్రభుత్వం
- ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలు నిర్వీర్యం
- రాష్ట్రంలో ప్రజాహక్కులు కరిమింగిన వెలగపండు




**తాడేపల్లి**

రాజ్యాంగ ప్రకారం ప్రజల హక్కులను కాపాడుతూ.. రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలు కరిమింగిన వెలగపండులా తయారయ్యాయని.. వైయస్సార్సీపీ స్టేటే కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు ద్వారా చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృతరూపం బట్టబయలైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే రాజకీయ వ్యవస్థ శూన్యమైందని.. కూటమి ప్రభుత్వం నేర స్వభావాన్నే రూల్ ఆఫ్ లా గా నడుపుతుందని మండిపడ్డారు. రెండేళ్లలోనే ఇంతటి దారుణమైన పాలన ఉంటే... రానున్న మూడేళ్లలో మరింత వికృతంగా, విచ్చలవిడిగా తయారయ్యే ప్రమాదముందని.. సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులు, మీడియా వీటిని అధ్యయనం చేసి.. జరుగుతున్న దారుణాలను ప్రజలందరికీ చెప్పాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం - మిగతా3లో

# భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు



**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్‌కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్‌లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నా నన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. విజయాన్ని చూసి గర్విస్తు న్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినం దుకు ఇస్రోను అభినందించారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగిం చారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్‌రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుం దన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు.'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం (శాస్త్రవేత్తలు). ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు.ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి-అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్‌లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్‌లో స్టెమ్ విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

**దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నం**

క్రికెట్‌లో భారత పుత్రికలు చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ విజయం దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నమని అభివర్ణించారు. భారత మహిళా జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ విజేతగా నిల వడంపై ఈ విధంగా స్పందించారు. బిహార్‌లోని సహర్సాలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడు తూ.. ఎన్డీయే అంటే వికాసమని, మహాగఠ్ బంధన్ అంటే వినాశనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. "నేను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి నేతలకు మఖానా బాక్స్‌లను కానుకగా అందజేశాను. ఇది బిహార్ కార్మికుల శ్రమకు నిదర్శనమని చెప్పాను. అలాగే కోసి నది వరదల ప్రభావాన్ని తగ్గించేలా శాశ్వత పరిష్కారం కోసం మేం కృషి చేస్తున్నాం" అని మోదీ అన్నారు. ఆర్జేడీ 'జంగల్ రాజ్'లో పోలీసులు కూడా సురక్షితంగా లేరని, చట్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న డీఎస్పీ సత్యపాల్‌సింగ్‌ను హత్య చేశారని విమర్శించారు.

# పరిస్థితి దిగజారినప్పుడు కాదు.. ముందుగానే సిద్ధం కావాలి



ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అఫిడవిట్ దాఖలు చేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ని ఆదేశించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని కమిషన్‌ను ప్రశ్నించింది. పరిస్థితి మరింత దిగజారినప్పుడు మాత్రమే అధికారులు చర్యలు తీసుకోకూడదని.. అంతకు ముందు సిద్ధం కావాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. విచారణ సందర్భంగా కోర్టుకు అమికస్ క్యూరీగా సహాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది అపరాజిత సింగ్ దీపావళి తర్వాత ఢిల్లీలోని అనేక వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు పని చేయడం లేదంటూ కోర్టుకు తెలిపారు.

37 స్టేషన్లలో తొమ్మిది మాత్రమే నిరంతరాయంగా పని చేస్తున్నాయని.. ఈ కేంద్రాలు సరిగా పని చేయకపోతే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ను ఎప్పుడు అమలు చేయాలో నిర్ణయించడం కష్టమవుతుందని అపరాజిత సింగ్ తెలిపారు. పరిస్థితి క్లిష్ట స్థాయికి చేరుకోకుండా నిరోధానికి కమిషన్ ఏం చర్యలు తీసుకుందో చెప్పాలని.. ఇప్పటికే తీసుకున్న, ప్రతిపాదిన చర్యలను వివరించే వివరణాత్మక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. ఏజెన్సీలు 'ప్రతిస్పందించడానికి బదులు'గా.. 'ముందుగానే సిద్ధం' కావాలని స్పష్టం చేసింది. కాలుష్య డేటాను పర్యవేక్షించే బాధ్యత కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డుదేనని కమిషన్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. అన్ని ఏజెన్సీలు త్వరలో తమ నివేదికలను సమర్పిస్తాయని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు హామీ ఇచ్చారు. కాలుష్యం పెరిగినప్పుడు ఏజెన్సీలు చర్యలు తీసుకోవడమే కాకుండా.. దాన్ని నివారించడానికి సకాలంలో చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశించినట్లుగా కోర్టు గుర్తు చేసింది. అయితే, అక్టోబర్ 15న దీపావళి సందర్భంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో పరిమిత స్థాయిలో గ్రీన్ క్రాకర్స్ అమ్మకాలు, వినియోగానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సాంప్రదాయ ఉత్సవాలు, పర్యావరణ సమస్యల మధ్య సమతుల్యత అవసరమని కోర్టు పేర్కొంది. గ్రీన్ క్రాకర్స్ అక్టోబర్ 18 నుంచి 20 మధ్య మాత్రమే విక్రయించవచ్చని.. నిర్దిష్ట సమయాల్లో మాత్రమే కాల్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మినహాయింపును టెస్ట్ కేసు ప్రాతిపదికన ఇస్తున్నట్లు కోర్టు పేర్కొంది. అలాగే, అక్టోబర్ 14 నుంచి 25 వరకు గాలి నాణ్యతను పర్యవేక్షించి.. రోజువారీ నివేదికలను సమర్పిం చాలని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులను కోర్టు ఆదేశించింది.

# అనవసర అంశాలపైనే ప్రసంగాలు'



దేశాన్ని, బిహార్‌ను అవమానించారంటూ ప్రతిపక్ష నేతలందరిపై ప్రధాని నరేంద్ర మోదీ ముద్ర వేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ విమర్శించారు. దీనికోసం కేంద్రంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వశాఖ'ను ఏర్పాటు చేయాలంటూ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. ప్రధాని అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని, కానీ.. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదన్నారు. "అభివృద్ధి గురించి మాట్లాడటా నికి బదులుగా.. ప్రతిపక్ష నేతలు దేశాన్ని, బిహార్‌ను అవమానిస్తున్నారంటూ ప్రధాని మోదీ పదేపదే ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. కాబట్టి.. దీని కోసం నూతనంగా 'అవమానాల శాఖ'ను ఏర్పాటు చేయాలి" అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి వరాలు ప్రకటించే ముందు.. గత 20 ఏళ్లలో ఎన్డీయే సర్కారు ఏం చేసిందో మోదీ, అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్ ప్రభుత్వాన్ని నీతీశ్ కుమార్ నడపడం లేదని.. ప్రధాని, ఇతర వ్యక్తులు దిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని ప్రియాంక పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కొనేందుకు చూస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతోనే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను భాజపా సన్నిహిత కార్పొరేట్‌లకు అప్పగించారని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. ఛఠ్ పూజ, మహా కుంభమేళాలను ప్రతిపక్ష నేతలు అవమానించారంటూ ప్రధాని మోదీ ఆదివారం ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ట్రక్ బీభత్సం..



**జైపూర్:** రాజస్థాన్‌లో మరో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై డంపర్ ట్రక్ దూసుకెళ్లింది. ఐదుకిలోమీటర్ల మేర వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్లింది. ఈ ప్రమాదంలో 19 మందికి పైగా మృతి చెందారు. యాభై మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 17కు పైగా వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. జైపూర్ నగరంలోని హర్మదా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ డంపర్ ట్రక్ బీభత్సం సృష్టించింది. అతి వేగంతో వచ్చిన డంపర్ ట్రక్ ముందుగా ఓ కారును ఢీకొట్టింది. ఆ తర్వాత పల్టీ కొడుతూ మరో రెండు వాహనాలపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కార్లు, బైకులు, పాదచారులు అన్నీ డంపర్ ట్రక్ కిందపడి నుజ్జునుజ్జ య్యాయి. అయినప్పటికీ ట్రక్ డ్రైవర్ వాహనం ఆపకుండా ముందుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో డంపర్ డ్రైవర్ మద్యం సేవించినట్లు సమాచారం. ఐదు కిలోమీటర్ల మేర అతను వాహనాలను ఢీకొంటూ ముందుకు సాగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 'డంపర్ ట్రక్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. రోడ్డుమీద వాహనాల్ని ఢీకొట్టుకుంటూ వెళ్లాడు. వాహనాలు ప్రమాదానికి గురవుతున్నా ఆపకుండా ముందుకు వెళ్లాడని ' వారు పేర్కొన్నారు.

**పోలీసుల దర్యాప్తు**

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డంపర్ డ్రైవర్ మద్యం సేవించాడా? లేక వాహనంలో బ్రేక్ ఫెయిల్యూర్ జరిగిందా? అనే కోణాల్లో పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించారు.

## రూ.3వేల కోట్లు కొల్లగొట్టారు



**దిల్లీ:** దేశవ్యాప్తంగా ఇటీవలి కాలంలో పెచ్చుమీరుతున్న 'డిజిటల్ అరెస్టు' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొంది. డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై కొద్దిరోజులుగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. "ఒక్క మనదేశంలోనే ఈ అరెస్టు బాధితుల నుంచి రూ.3వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం. ఇప్పుడు వీటిని మనం తీవ్రంగా తీసుకోకపోతే.. ఈ నేరగాళ్లు పెచ్చుమీరిపోతారు. వీటికి అడ్డుకట్టవేసేలా కఠినచర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నాం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "డిజిటల్ అరెస్ట్ సమస్య పెద్దస వాల్‌గా ఉంది. ఇతర దేశాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో తెలియదు. సాంకేతిక, ఆర్థిక విభాగాలు ఎలా పనిచేస్తున్నాయో తెలియదు. ఆ విభాగాలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని హెచ్చరించింది. ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా వయోధికులే ఉండటం అత్యంత దయనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి వెల్లడించారు. అలాగే ఈ కేసుల్లో ఫిర్యాదులపై దర్యాప్తు చేసేందుకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యూనిట్ ఉందని తెలిపిన మెహతా.. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు వివరాలు దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. ఈ మోసాలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుం టున్న నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని యోచిస్తున్నట్లు గత విచారణలో సుప్రీంకోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విస్తృతస్థాయిలో దర్యాప్తు జరిపే సాంకేతిక, సిబ్బందిపరమైన వనరులు సీబీఐకి ఉన్నాయా? అని కూడా ఆరా తీసింది. ఇందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానం ఇస్తూ ఇప్పటికే సీబీఐ ఇలాంటి మోసాలపై దర్యాప్తు చేస్తోందని చెప్పారు. కేంద్రహోంశాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ డివిజన్ నుంచి ఇందుకు అవసరమైన సాంకేతిక సాయం అందుతున్నట్లు వివరించారు.

## 'కూటమిలో పప్పు, తప్పు, అప్పు': సీఎం యోగి



**దర్భంగా:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బీహార్ లోని దర్భంగాలో జరిగిన బహిరంగ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్, ఆర్జేడీల పనితీరును దుయ్యబట్టారు. వారి పాలనలో రాష్ట్రంలో ఏమి జరిగిందో గుర్తు చేశారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమిపై విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టిన సీఎం యోగి.. వారి గత పాలనలో పేదలకు ప్రాథమిక అవసరాలు, సంక్షేమ ప్రయోజనాలు అందకుండా పోయాయని ఆరోపించారు. 2005కి ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలోని పేదలు అనారోగ్యానికి గురైతే, వైద్య సదుపాయాలు లేక బాధపడుతూ చనిపోయేవారని అన్నారు. మహాత్మాగాంధీ చెప్పిన మూడు కోతులు కథను గుర్తు చేస్తూ, నేడు ఇండియా కూటమిలో పప్పు, తప్పు, అప్పు అనే మూడు కొత్త కోతులు ఉన్నాయన్నారు. వాటి గుణాలను వివరిస్తూ పప్పు నిజం మాట్లాడలేదని, తప్పు సరైనది చూడలేదని, అప్పు నిజం వినలేదని అ?న్నారు. ఈ నేతలు ఎన్‌డీఏ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను చూడలేరు, వినలేరు, మాట్లాడలేరని, అందుకే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని యోగి ఆరోపించారు. కశ్మీర్‌ను కాంగ్రెస్ వివాదాస్పదం చేసిందని, అయితే ప్రధాని మోదీ దానిని ఉగ్రవాదం నుండి విముక్తి చేశారని సీఎం యోగి పేర్కొన్నారు. హిందువులు కశ్మీర్‌ను విడిచి వెళ్లాల్సి రావడం వెనుక కాంగ్రెస్ తప్పిదముందని, ఇప్పుడు మిథిల, బీహార్ ప్రజలు కూడా అక్కడ ప్రశాంతంగా జీవించగలుగుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు రామునికి వ్యతిరేకం అని, హిందూ విశ్వాసాన్ని అగౌరవపరుస్తున్నాయని సీఎం ఆరోపించారు.

రామ రథయాత్రను ఆపేందుకు ఆర్జేడీ ప్రయత్నించిందని, అయోధ్యలో రామ భక్తులపై కాల్పులు జరపాలని సమాజ్ వాదీ పార్టీ ఆదేశించిందని, పవిత్ర నగరాన్ని రక్తంతో ఎర్రగా మార్చారని యోగి ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో బీహార్‌లో 70కి పైగా మారణహోమాలు జరిగాయన్నారు. ఈ పార్టీలు ప్రజలను కులాల వారీగా విభజించి, జాతీయ భద్రతను బలహీనపరుస్తున్నాయని ఆరోపించారు.

# రాష్ట్రంలోని దుర్మార్గాలకు ఆద్యుడు నారా లోకేష్'

-మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వచ్చినప్పుటి నుంచి ప్రభుత్వం అన్నమాటకు నిర్వచనమే మారిపోయింది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం మెజారిటీ ప్రజల కోరికలు, ఆకాంక్షలన్నింటికీ ఫలానా పార్టీ పరిష్కరిస్తుందని ఎన్నుకుంటారు. ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇది ఒక భాగం అయితే రెండోది.. పరిపాలన. పాలనా పరమైన విధులన్నీ అధికారులు చేస్తున్నప్పుడు .. ప్రభుత్వం అవసరం ఎందుకంటే అది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది. మేనిఫెస్టోను అమలు చేస్తుంది. అదే ప్రజాస్వామ్యం. అది ఏ మేరకు నెరవేరుతుందన్నది వేరే విషయం. అలా అడ్మినిస్ట్రేషన్ విభాగం ఒక పద్ధతి ప్రకారం నడవడానికి అవసరమైన మార్గదర్శకం ఇచ్చి నడిపే ఒక రాజకీయ వ్యవస్థ ఉంటుంది అనుకుంటే.. అది 2024 జూన్ తర్వాత ఈ రాష్ట్రంలో శూన్యం అయింది. పాలన గాలికొదిలేయడమో, లేక చేతకాని తనంతో చేయలేకపోవడమన్నది ఒక రకం. కానీ ప్రభుత్వమే నేరస్వభావంతో దాన్నే రూల్ ఆఫ్ లా గా కార్యనిర్వహణలోకి తీసుకొస్తే... అది 2024 జూన్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లా ఉంటుంది. ప్రభుత్వాన్ని నడుపుతున్న వాళ్లే దాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆ నేరస్వభావాన్నే ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తూ.. బ్యూరోక్రాట్స్ లో అలాంటి వాళ్లను దగ్గరకు తీసుకుంటున్నారు. కానివాళ్లను మెడలు వంచడమే, దూరం పెట్టడమే చేస్తుండడంతో వాళ్లు కూడా గత్యంతం లేక అదే దారిలో పయనిస్తున్నారు. ఇలా ఈ ఏడాది కాలంలో వ్యవస్థలను తమ నేర స్వభావాలకు అనుకూలంగా... తాము చేసే తప్పులకు ప్రొటెక్ట్ చేసేదిలా మార్చివేస్తున్నారు.

**టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీ...**

మాజీ మంత్రి, వెనుకబడిన వర్గాలకు చెందిన బలమైన నాయకుడిగా ఎదిగిన జోగి రమేష్ ను ఏ తప్పు చేయకుండా అక్రమంగా అరెస్టు చేశారు. ఈ కేసు చూస్తే... నేరం జరుగుతున్న మొలకల చెరువు, ఇబ్రహీం పట్నం, అనకాపల్లి, ఏలూరులో నకిలీ మద్యం తయారీ చేస్తున్న చోట పోలీసులు పట్టుకున్నారు. నిన్నా, మొన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చుంటే.. ఈ నకిలీ మద్యం వ్యవహారంలో మా పాత్ర లేదు అని చెప్పడానికి అవకాశం ఉండేది. కానీ సాక్షాత్తూ చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ 2024 అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ లిక్కర్ తయారీ ఫ్యాక్టరీ బయటపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రెండేళ్లు అవుతుంది. ఒకవైపు వైయస్సార్సీపీ నాయకుల తప్పు లేకపోయినా... వారిని అరెస్టులు చేస్తుంటే... రెండేళ్లుగా నకిలీ లిక్కర్ తయారీ మొత్తాన్ని వైయస్సార్సీపీ నేత జోగి రమేష్ ఉన్నాడంటూ అరెస్టు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెట్టడంతో మొదలై... వైయస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను కూడా పెద్ద సంఖ్యలో అరెస్టు చేస్తూ.. తప్పుడు స్టేట్ మెంట్లతో వేరేవాళ్లను అరెస్టు చేసి నెలల తరబడి జైల్లో ఉంచారు.

**ఉద్దేశపూర్వకంగానే వైఎస్సార్సీపీ నేతలపై కేసులు..**

పల్నాడు వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద కూడా తప్పుడు కేసులు నమోదు చేసారు. స్థానిక టీడీపీ నాయకులు వాళ్ల మధ్య అంతర్గత కలహాలతో గొడవపడి జంట హత్యలు జరిగితే... దాని మీద ఎస్పీ కూడా ఇది టీడీపీ అంతర్గత విభేదాల వల్లే అని ప్రకటన ఇచ్చినా, ఘటనా స్థలంలో టీడీపీకి చెందిన ఎమ్మెల్యే వాహనంతో సహా పలు ఆధారాలున్నా.. వైయస్సార్సీపీ నేతలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను జైల్లో పెట్టారు.

ఇటీవల సోషల్ మీడియా యాక్టవిస్టు సవీంద్ర రెడ్డిను ఏదో పోస్టు పెట్టారని అరెస్టు చేసి.. కన్ఫషన్ కింద వేరకొటి నమోదు చేసి.. అదీ సరిపోదనుకుని ఏకంగా గంజాయి ప్యాకెట్ పెట్టి కేసు నమోదు చేశారు. అయితే అదృష్టవశాత్తూ అరెస్టు చేసిన టైమింగ్ ఆధారాలు, పోలీసులు చెప్పిన విషయాలు సరిపోలకపోవడంతో హైకోర్టు సీబీఐకి రిఫర్ చేయడంతో ఆయన బైటపడ్డాడు. అదే కేసులు మరికొంత యువకులను అరెస్టు చేసి జైల్లో పెట్టారు.

**టీడీపీ నేతల తప్పులనూ వైఎస్సార్సీపీకి అంటగట్టే దుర్మార్గం..**

ఇక తునిలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యంలో ఈ ఘాటుకానికి పాల్పడింది కూడా టీడీపీ నేతే. టీడీపీ నేతను పట్టుకుంటే... రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘాతుకంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత, ఆందోళన రావడంతో ఉలిక్కపడ్డ ప్రభుత్వం, పోలీసులు కస్టడీలో ఉన్న వ్యక్తి చెరువులో దూకి చనిపోయాడని పోలీసులు చెప్పారు. మరుసటి రోజు లైంగిక అకృత్యానికి పాల్పడ్డ వ్యక్తి కుమారుడు తన తండ్రి మరణంపై అనుమానం ఉందని కేసు పెట్టాడు. మరోవైపు మైనర్ బాలికపై లైంగిక అఘాయిత్యానికి పాల్గడ్డ వ్యక్తిని వీడియో తీసి... బాలిక చదువుతున్న స్కూల్ కి పంపిస్తే... దానికి అతనిపై చనిపోయిన వ్యక్తి కుమారుడు చేత ఫిర్యాదు తీసుకుని ఫోక్సో కేసు నమోదు చేశారు. అందులో అదర్స్ అని రాయడం ద్వారా వైయస్సార్సీపీ నేతలను అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. నేరం చేసిన వాళ్లకు సంబంధించి అనుమానాస్పదంగా చనిపోయాడని చెబుతూ... నిందితుల తరపున ఎందుకు వకాల్తా తీసుకున్నారు. వీరికి ప్రభుత్వ అండదండలు పూర్తిగా ఉన్నాయి. జోగి రమేష్ అరెస్టులో కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలో టీడీపీ నేతలే ఉన్నారు.. ఆధారాలు సైతం అక్కడే ఉంటే... ఇక్కడ విజయవాడలో జోగి రమేష్ ను అరెస్టు చేస్తున్నారు. తప్పుడు కేసు పెట్టడానికి కూడా జనం నమ్ముతారా ? కోర్టులో నిలబడుతుందా? అన్నది ఆలోచించడం లేదు. ఇవాల్టికి అరెస్టు చేసి.. రెండు మూడు నెలలు జైల్లో వేస్తే.. మిగిలిన విషయాలు తర్వాత చూసుకోవచ్చు అని భావిస్తున్నారు. నకిలీ లిక్కర్ కేసులో అసలు సూత్రధారి జయచంద్రా రెడ్డి, అతనే ఫ్యాక్టరీ పెట్టాడు, అతనికి సంబంధించిన బార్లలో నకిలీ లిక్కర్ అమ్మకాలు చేస్తున్నాడని పోలీసులే చెప్పారు. అతను సాక్షాత్తూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కానీ వారి అరెస్టులు మాత్రం ఉండవు.

నకిలీ లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న జయచంద్రా రెడ్డికి చంద్రబాబు బీఫామ్ ఇస్తున్న దృశ్యం చూస్తే.. జనరల్ గా బీపామ్ తీసుకున్నప్పుడు పక్కనే కుటుంబ సభ్యులు ఉంటారు. కానీ జయచంద్రారెడ్డి పక్కనే ఆయన ఆత్మలా జనార్ధనరావు పక్కనే ఉన్నాడు. ఇది పక్కన పెట్టి.. ఎప్పుడో కొన్నేళ్ళ క్రితం జోగి రమేష్ తో ఏదో పెళ్లిలో జనావర్ధన రావు ఫోటో దిగితే దాన్ని ఆధారంగా చూపిస్తున్నారు. ఇక్కడ చంద్రబాబుతో బీపామ్ తీసుకుంటున్న జయచంద్రా రెడ్డి, పక్కనే జనార్ధన రావు ఉంటే దాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. వీళ్లద్దరూ ఆఫ్రికాలో వ్యాపార భాగస్వాములుగా ఉన్నారు.

వాస్తవానికి నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీ వ్యవహారం బయటపడ్డంతోనే రాష్ట్రంలో ఒక దుమారం చెలరేగింది. మద్యం సేవించే వారిలోనూ ఒక భయం మొదలైంది. దీన్ని డైవర్షన్ చేయడానికి.. సంక్షోభంలో అవకాశాలు ఎదుర్కోవడం అలవాటైన చంద్రబాబు... తక్షణమే నకిలీ మద్యం వ్యవహారాన్ని జోగి రమేష్ వైపు తిప్పాడు. జోగి రమేష్ , వైయస్సార్సీపీకి దెబ్బ కొట్టడంతో పాటు, తన పార్టీ నేతలైన జయచంద్రారెడ్డి ఇతరులను కాపాడే ప్రయత్నం చేశాడు.

ఇక ఆ తర్వాత అసలు కథ మొదలవుతుంది. ఆఫ్రికాలో ఉన్న జనార్ధన రావుతో ముందే మాట్లాడుకుని అతడ్ని ఇండియాకు తీసుకొచ్చారు. ఎయిర్ పోర్టులో జనార్ధరావు చొక్కా, పోలీసుల కస్టడీలోకి తీసుకున్న తర్వాత ఆయన పేరు మీద విడుదల చేసిన వీడియోలో చొక్కా రెండూ ఒకటే. ఇదెలా సాధ్యం. మరో కీలకమైన విషయం జనార్ధన రావు ఫోన్ దొరికితే అందులో జయచంద్రా రెడ్డితో పాటు టీడీపీ నేతల వివరాలు, వారి లావాదేవీలు బయటపడతాయి కాబట్టి ముంబాయిలో ఫోన్ పోయిందని చెప్పారు. ఆ తర్వాత జనార్ధన రావు ఒక వీడియో విడుదల చేశాడు. ఇది ఎలా అతుకుతుంది.

**ఆగని నకిలీ లిక్కర్ తయారీ...**

లిక్కర్ బాటిల్లు చూసి కొనండి.. క్యూ ఆర్ కోడ్ అమలు చేస్తున్నాం అని ప్రభుత్వం ప్రకటించింది. అంటే నకిలీ లిక్కర్ తయారిని ప్రభుత్వం అంగీకరించింది. వైన్ షాపులలో క్యూ ఆర్ కోడ్ పెడతారు సరే.. బెల్టు షాపులలో ఏం క్యూఆర్ కోడ్ ఉంటుంది. అక్కడెలా నకిలీ లిక్కర్ ని నియంత్రిస్తారు. రాష్ట్రంలో లక్షకు పైగా బెల్టు షాపులున్నాయి. వీటి ద్వారా ఈ నకిలీ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కాక వైన్ షాపులకు అనుబంధంగా పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చారు. అక్కడ లూజ్ సేల్ ఉంటుంది. అంటే అక్కడ కూడా నకిలీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సోడా మిషన్లు మాదిరిగా కూటమి పాలనలో నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. దానికి సాక్ష్యం బెల్టు షాపుల్లో జరుగుతున్న అమ్మకాలే. ప్రభుత్వానికి అంతంత మాత్రం ఆదాయం పెరిగింది. లిక్కర్ అమ్మకాలు మాత్రం విపరీతంగా పెరిగాయి. ఇదే నిదర్శనం. జోగి రమేష్ అరెస్టు అత్యంత దుర్మార్గం, అన్యాయం. నియంతల పాలనలో కూడా లేనంతగా వ్యవస్థలను కూటమి ప్రభుత్వం కంట్రోల్ చేసి... హిట్లర్ కంటే దారుణంగా పాలన సాగిస్తున్నాడు. రెడ్ బుక్ పేరుతో లోకేష్ ఈ దారుణాలన్నీ కొనసాగిస్తున్నాడు.

**తప్పులు నిలదీస్తే కేసులు**

**నారా వారి రూల్ ఆఫ్ లా...**

కేవలం తమ స్వప్రయోజనాల కోసం రాష్ట్రంలో ఉద్దేశపూర్వకంగా, పూర్తి స్పృహతోనే, క్రూరమైన, అణిచివేత ధోరణితో కూడిన పాలన సాగిస్తున్నారు. ప్రత్యర్థుల వాయిస్, ప్రజల ఆకాంక్షలు బయటకు వినిపించకుండా గొంతు నొక్కడంతో పాటు వీరి చేస్తున్న దుర్మార్గాలను ఎదుట వాళ్ల మీద నెట్టడంలో వీళ్లు సిద్ధహిద్దులు. లోకేష్ వీటన్నింటికీ ఆద్యుడు. ముందు అరెస్టు చేసి.. సెల్ఫ్ కన్ఫెషన్ పేరుతో వారే స్టేట్ మెంట్లు తయారు చేస్తున్నారు. కోర్టుల్లో నిలబడినా, లేకున్నా ముందుగా జైల్లో పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ కేసు తీసుకున్నా మూడు అంశాల మీదే నడుస్తుంది. తామనుకున్న వారిని అరెస్టు చేయడం, వారి పేరు మీద స్టేట్మెంట్ రాసుకోవడం, ఎవరి మీద వాళ్లకు కోపం ఉంటే.. వాళ్ల స్థాయిలను బట్టి వారి పేర్లు కూడా కేసులో చేర్చడం పనిగా మారింది. ఇలా నెలల తరబడి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇది నారా వారి కొత్త రూల్ ఆఫ్ లా. కన్ఫెషన్ పేరుతో అరెస్టు చేయడం, తమకు నచ్చిన సెక్షన్లతో కేసు నమోదు చేయడం అలవాటుగా మారింది. అరెస్టు చేసిన తర్వాత వాళ్ల ఇంట్లో సోదాలు చేసి... అక్కడ పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు చూపిస్తున్నారు. అవి అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. తమకు కావాల్సిన అధారాలను వీళ్లే అక్కడ పెట్టి.. వాటినే కోర్టులో ఎవిడెన్స్ గా పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇది రాష్ట్ర ప్రజలందరూ గమనించాలి. నిష్పాక్షపాతంగా దర్యాపు చేయడానికి ఇన్వెస్టిగేషన్ అధికారికి చట్టానికి లోబడి ఇచ్చిన వెసులుబాటును పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారు. కోర్టులు కూడా ఆమాత్రం వెసులు బాటు ఇవ్వకపోతే దర్యాప్తు ఎలా ముగుస్తుందని అనుకుంటున్న పరిస్థితి. దానివల్ల నేరం చేయకుండా కూడా అధికారంలోకి ఉన్నవాడికి నచ్చకపోతే శిక్షకు గురవుతావన్నది రుజువు అవుతుంది. శిక్ష కరారు కాకముందే.. నిందితుడు 50 రోజులో, 60 రోజులో... ఏ నేరం చేయకున్నా, ఆధారాలు లేకున్నా అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారు. ఈ కేసులో నిజానికి ఇంకా రాష్ట్రంలో అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ లిక్కర్ తయారీ జరుగుతున్న మాట వాస్తవం. ప్రభుత్వం కూడా దాన్ని అంగీకరిస్తుంది కాబట్టే... లిక్కర్ షాపులలో మద్యం బ్యాటిళ్లకు క్యూ ఆర్ కోడ్ పెట్టింది.

**ప్రజా రక్షణ పట్టని ప్రభుత్వమిది**

కాశీబుగ్గ లో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ప్రమాదం అంటేనే అకస్మాత్తుగా జరుగుతుంది. ఎవరూ ప్రమాదాలు జరుగుతాయని ముందే ఊహించరు. కానీ ముందు జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ మేరకు అక్కడ ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పోలీసులదే. కాశీబుగ్గ ఘటన జరిగిన వెంటనే అధికార తెలుగుదేశం పార్టీ మంత్రులు మాకు సంబంధం లేదు.. అది ప్రైవేటు దేవాలయం అని ప్రకటించారు. ఘోరం జరిగిన వెంటనే అది మాది కాదు అన్నారంటే.... తప్పు జరిగిందని ఒప్పుకున్నట్టే. సిగ్గున్న ప్రభుత్వం ఇలా చేస్తుందా? ఏ మాత్రం బాధ్యత తీసుకోవాలనుకునే ప్రభుత్వం ఇలా చేస్తుందా? ప్రభుత్వాన్ని ఎందుకు తప్పుపడుతున్నారంటే.. తిరుపతిలో తొక్కిసలాట జరిగింది, సింహాచలంలో ప్రమాదం జరిగింది ఆ తర్వాత కూడా ఈ ప్రభుత్వం అప్రమత్తం కాలేదు. కారణం మీ ప్రాధాన్యాతలు వేరు. బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా ప్రభుత్వం భావించడం లేదు. వ్యవస్థలో పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా... దాన్నుంచి తప్పించుకోవడంతో పాటు పక్కవారిమీదకు నెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం. ఆలయ ధర్మకర్త తాను ముందురోజే పోలీసులకు సమాచారం ఇచ్చానని చెప్పారు.

# 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎంపీ, ఎమ్మెల్యే

**విజయవాడ :** టీడీపీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య వివాదం చెలరేగింది బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. సై అంటే సై అంటూ కయ్యానికి కాలు దువ్వారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ చిన్ని డబ్బులు తీసుకున్నారంటూ ఎమ్మెల్యే కొలికపూడి చేసిన తీవ్ర ఆరోపణలు కలకలం రేపాయి.వీరిద్దరి తీరు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో వీరి వివాదం పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. వారిద్దరికి క్రమశిక్షణ కమిటీ నుంచి పిలుపొచ్చింది. ఈ నెల 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ కేశినేని చిన్నిలకు ఆదేశాలు అందాయి. 4వ తేదీన ఉదయం 11 గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకావాలని ఎమ్మెల్యే కొలికపూడికి, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎంపీ కేశినేని చిన్నికి సమాచారం పంపింది టీడీపీ కేంద్ర కార్యాలయం. అంతేకాదు.. అనుచరులతో కాకుండా సింగిల్ గానే రావాలని సమాచారం పంపింది.గత ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించేందుకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని రూ.5కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి సంచలన ఆరోపణలు చేశారు. వాటి బ్యాంకు స్టేట్మెంట్లు ఇవే అంటూ తన వాట్సప్ స్టేటస్లో పెట్టడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు మరికొన్ని వివాదాస్పద పోస్టులు సైతం తన స్టేటస్లో పెట్టారాయన.తన మీద కొలికపూడి చేసిన ఆరోపణలపై అంతే ఘాటుగా స్పందించారు ఎంపీ చిన్ని. తాను వైసీపీ నేతలతో అంటకాగే నాయకుడిని కానన్నారు. నిఖార్సైన టీడీపీ నాయకుడినని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్లను విమర్శించే వాళ్లను తాను శత్రువుల్లానే చూస్తానన్నారు. 12 నెలల వరకు నన్ను దేవుడు అన్నాడు, ఇప్పుడు దెయ్యం అని ఎందుకంటున్నాడో కొలికపూడినే సమాధానం చెప్పాలన్నారు.కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మదన పడుతోంది. పార్టీలో కీలక నేతలు, పైగా పదవుల్లో ఉన్న వారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం.. వీధికెక్కడంపై సీరియస్గా ఉంది హైకమాండ్. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా గీత దాటితే అసలు సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి హెడెక్గా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మధన పడుతోంది. పార్టీలో కీలక నేతలు పదవుల్లో ఉన్నవారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు చేసుకోవడంపై సీరియస్గా ఉంది హైకమాండ్. లేటెస్ట్గా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా కట్టు తప్పితే అసలు సహించేది లేదని హెచ్చరించారు. పార్టీనే సుప్రీం అని..ఎవరూ కూడా పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు.. అప్పటికి మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని బాబు సీరియస్ వార్నింగే ఇచ్చేశారు. అయితే ఇప్పటికే అటు కొలికపూడి..ఇటు కేశినేని చిన్ని సైలెంట్ అయిపోయారు. టీడీపీ అధిష్టానం కోరుకున్నది కూడా ఇదే. ఇంటర్నల్గా ఎన్ని సమస్యలు ఉన్నా రచ్చకెక్కొద్దనే చెప్పుకుంటూ వస్తోంది పార్టీ హైకమాండ్. ఒకరి కామెంట్స్కు మరొకరు రియాక్ట్ అవడం అంతా అయిపోయింది. ఆ తర్వాత పార్టీ పెద్దలు సీరియస్గా ఉన్నారన్న వార్తలతో ఆ ఇద్దరు నేతల కామ్ అయిపోయారు. అయినా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వం ఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. ఇద్దరి అభిప్రాయలను తనకు ఒక లేఖ రూపంలో ఇవ్వాలన్న బాబు..లండన్ టూర్ నుంచి వచ్చిన తర్వాత ఆ ఇద్దరిని పిలిచి మాట్లాడుతానని చెప్పారట. వాళ్లిద్దరి పిలిచి మాట్లాడటం కంటే ముందే..ఇండైరెక్ట్ వార్నింగ్స్తోనే లైన్లోనే పెట్టే ప్రయత్నం చేస్తున్నారట చంద్రబాబు.అయినా తీరు మారకపోతే పిలిచి మాట్లాడి.. స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని భావిస్తున్నారట. అందుకే తిరువూరు పంచాయితీని స్మూత్గా డీల్ చేస్తున్నారని అంటున్నారు. ఉన్నఫళంగా ఏ నేత మీద ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా ..చెప్పాల్సింది చెప్పి..తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. సేమ్టైమ్ పార్టీలో వరుస పరిణామాలు, నేతల టంగ్ స్లిప్పై కూడా అలర్ట్ అయిన చంద్రబాబు..ఇక నుంచి వారంలో ఒక రోజు పార్టీ కోసం కేటాయించేందుకు రెడీ అవుతున్నారట.ఇదే విషయాన్ని లీడర్లకు చెప్పినట్లు తెలుస్తోంది. వీక్లీ వన్స్ డే మొత్తం పార్టీ కోసమే సమయం ఇస్తామని పార్టీని మరింత పటిష్టం చేయడానికి కోఆర్డినేట్ ఇంపార్టెంట్ అని చెప్పినట్లు తెలుస్తోంది. తాను ప్రతీ వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటానని చెప్పారట బాబు. లోకేశ్ కూడా పార్టీ కోసం వారంలో ఒక రోజు టైమ్ ఇస్తారని కూడా చంద్రబాబు అన్నట్లు చెబుతున్నారుపార్టీనే సుప్రీం అని.. ఎవరూ పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు.. అప్పటికీ మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని సీరియస్ వార్నింగే

## అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

## జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్‌కు, మరో నిందితుడైన జనార్దనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్దనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

## హిందూజా గ్రూప్‌తో ఒప్పందం కుదిరింది

-మొదటిపేజీ తరువాయి

ఈ పరివర్తనాత్మక భాగస్వామ్యం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఒప్పందంలోని కీలక ప్రాజెక్టులు ఇవే**

ఈ ఎంవోయూలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హిందూజా గ్రూప్ భారీ ప్రాజెక్టులను చేపట్టనుంది. విద్యుత్ ప్లాంట్ విస్తరణ (విశాఖపట్నం): విశాఖపట్నంలో ఇప్పటికే ఉన్న 1,050 మెగావాట్ల హెచ్ఎన్పీసీఎల్ ప్లాంట్ సామర్థ్యాన్ని అదనంగా మరో 1,600 మెగావాట్లు (2%ఇ%800 మెగావాట్లు) పెంచనున్నారు. పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడమే ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశం.

పునరుత్పాదక ఇంధనం (రాయలసీమ): రాయలసీమ ప్రాంతంలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధన సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ఈవీ తయారీ యూనిట్ (మల్లవల్లి, కృష్ణా): కృష్ణా జిల్లా మల్లవల్లిలో అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇది పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ (రాష్ట్రవ్యాప్తంగా): ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్‌ను హిందూజా గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం మరింత మెరుగుపడటంతో పాటు, స్థానికంగా వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

**అమరావతి :** ఆదరణ-3 పథకం అమలుపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ-3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ-3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ-2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ-3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ-2(%ూఝతీఝ ూఎష్ట్రవఎవ%) సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ-3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కొనసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మొహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైన విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

# అసమాన మేధావి శకుంతలా దేవి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసి ద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి. శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 –ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావ ధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు. బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించ బడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్య లను పరిష్కరించడంలో నిపుణు రాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యా లయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు. శకుంతలాదేవి 1960లో కోల్‌కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వర లోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది. 1977 లో ది వరల్డ్ ఆఫ్ హెూమో సెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వే షించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సము చితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు. 1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కో వడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు. 1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97, 45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947,668, 177,995, 426, 462, 773,730... సమాధానం ఇచ్చారు. అలా గిన్నిస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది. ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వ విద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు. గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజ గణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రం లో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.



# పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం

రాజ్యాంగ ముసాయిదాను 21 ఫిబ్రవరి 1948 నాటికే పూర్తి చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 04 నవంబర్ 1948 రోజున రాజ్యాంగ సభలో అధికారికంగా రాజ్యాంగ ముసాయిదాను ప్రవేశపెట్టిన కీలక ఘట్టం తర్వాత రాజ్యాంగ ముసాయిదాపై తొలి పఠనం ప్రారంభమైనది. ఈ రోజున రాజ్యాంగ ముసాయిదాపై లోతైన చర్చలు, సవరణలు ప్రతిపాదించడం జరిగింది. నాటి రాజ్యాంగ సభ(కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ)లో ప్రతి సభ్యుడికి రాజ్యాంగ ముసాయిదా కాపీని అందించారు. తదుపరి 04 నవంబర్ నుంచి 09 నవంబర్ 1948 వరకు మొదటి పఠనం జరిగింది. ముసాయిదాపై దాదాపు 10 రోజుల పాటు చర్చలు జరిగిన పిమ్మట 17 నవంబర్ 1948 వరకు కొనసాగాయి. రాజ్యాంగ సభలోని నాటి సభ్యులు రాజ్యాంగ ముసాయిదాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సూచనలు, సవరణలు తెలియజేశారు. తదుపరి వివిధ అధికారిక వాటాదారుల సూచనల ఆధారంగా కొన్ని సవరణలు కూడా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని 2 ఏండ్ల 11 నెలల, 18 రోజుల్లో తయారు చేయడం జరిగింది. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశం అయ్యింది. ఇందులో 114 రోజులు రాజ్యాంగ రాతప్రతిపై చర్చకు వెచ్చించారు. రాతప్రతిలో 7,635 సవరణలు ప్రతిపాదించగా, అందులో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరిం చింది. భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించారు. 24 జనవరి 1950న 284 మంది రాజ్యాంగ సభ్యులు చిరు జల్లు పడుతున్న శుభవేళ సంతకాలు చేసారు. 26 జనవరి 1950 రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వేళ మనం గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఏట ఒక పరమ పవిత్ర పర్వదినంగా, ఘనంగా



నిర్వహించుకుంటున్నాం. ఆ రోజున భారత రాజ్యాంగ సభ రద్దయి, తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కొత్త పార్లమెంట్ ఏర్పడింది. స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు 292, భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు 93 మంది, ఛీఫ్ కమీషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు నలుగురు కలిపి మొత్తం 389 మంది ఉన్నారు. రాజ్యాంగ సభ తొలి సమావేశం పార్లమెంట్ భవనంలో 09 డిసెంబర్ 1946న జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య కృపలానీ, డా రాజేంద్రా ప్రసాద్?, సరోజినీ నాయుడు, బి ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాలి సీతారామరాజు మొదలైన సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ రాతప్రతిని తయారు చేయడానికి బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగంలో అవతారిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి మండలి), శాసన వ్యవస్థ (పార్లమెంట్, ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు, జిల్లా కోర్టు), రాష్ట్రాలు (శాసన సభ, శాసన మండలి, గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం), ఎన్నికల వ్యవస్థ (రాజకీయ పార్టీలు, లోకసభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, రాష్ట్ర పార్టీలు, రాష్ట్ర శాసన సభ, రాష్ట్ర శాసన మండలి, స్థానిక సంస్థల ఎన్నికలు) లాంటివి పొందుపరుచబడ్డాయి. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం సగర్వంగా నిలుస్తున్నది. ఇందులో అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన మహా గ్రంథం మన రాజ్యాంగం. మొదట్లో అవతారికలా భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. తదుపరి జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మార్చారు. నేటికి భారత రాజ్యాంగంలో మొత్తం 106 సవరణలు జరిగాయి. మొదటి రాజ్యాంగ సవరణ 1951లో జరుగగా, 106వ రాజ్యాంగ సవరణగా "నారీ శక్తి వందన్ చట్టం(చట్ట సభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు)" 2023లో జరిగింది. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శాంతి, సమైక్యత, సంపద, సౌభాగ్యాలను అందించే మహా గ్రంథంగా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. సమయానుకూలంగా, ప్రాధాన్యతా క్రమంలో భారత రాజ్యాంగంలో సవరణలు చేస్తున్నాం. రాజ్యాంగం గురించి తెలుసుకోవడం మాత్రమే ముఖ్యం కాదని, దానిని తూచా తప్పకుండా పాటించాలనా మరిచిపోరాదు. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే భరతమాత పౌరులుగా జీవించే హక్కును కోల్పోతారు. భారతీయులకు పరమ పవిత్ర జీవన గ్రంథంగా భారత రాజ్యాంగం సదా పూజించబడాలి, ఆచరణ మార్గం చూపాలి.

# అపర అన్నవరం... మరో శబరి మల

"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యాల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి కార్తీక పౌర్ణమి జాతర వేడుకలు నవంబర్ 3 నుండి అత్యంత వైభవంగా జరుగ నున్నాయి. పూర్వము గూడెం గ్రామ వాస్తవ్యుడైన శ్రీ గోవర్ధన పెరుమాండ్ల స్వామి అనే చాత్తాద శ్రీ వైష్ణవునికి శ్రీ స్వామి, స్వప్న దర్శనం గావించి, మీగ్రామ శివారు రాట్నపు చెవులు కొండపై వెలిశాను అని చెప్పారట. అది స్వప్నమే కదా! అని విశ్వసించక మిన్నకుండి నాడట. కాని మరునాడు స్వప్నములో మళ్ళీ స్వామి రావడంతో... పెరుమాండ్ల స్వామి కొండ ఎక్కి, స్వామి వెలసిన చోటు కోసం వెతక నారంభించి తిరిగి తిరిగి ఎంత వెతికినా 'జాడ తెలియక పోవడంతో సాయంత్రం ఇంటి కేగి నిద్రకు ఉపక్రమించగా, నీవుండే జాడ తెలుసుకునేంత జ్ఞానము నాకెక్కడిది స్వామి? నన్ను మన్నించి దర్శనమివ్వు! అని మనసులో తలచుకొని నిద్రించడం జరిగింది. ఆ రాత్రి స్వప్నములో స్వామి అగుపించి ఆ కనపడుతున్న అదే రాట్నపు చెవుల కొండపై ఒక చిన్ననీటి కొలను (సారితే) దానికి దగ్గరగా ఉత్తర దిశలో ఉన్న గుహలో నేనున్నాను అని చెప్పి అదృశ్యమైనాడు. తెల్ల వారగానే ఆతృత పట్ట జాలక కొండపై వేగి కలలో అగుపించిన గుహలో వెదికితే, గుహలో చిన్న విగ్రహం దర్శన మిచ్చింది. విగ్రహన్ని వెంటనే పెరుమాళ్లు పరుగున వెళ్ళి గోదావరిలో శుచిగా స్నానమాచరించి పూజా ద్రవ్యాలతో కొండ చేరుకొని విగ్రహమున్నచోట శుభ్రపరచి స్వామివారికి అభిషేకాదులు, పూజలు జరిపి నైవేద్యం పెట్టగా, విషయం తెలుసుకున్న . గ్రామ ప్రజలు కొండను చేరుకొని స్వామి దర్శనం చేసుకున్నారు. దైవ ప్రభావము చేత వారి కోరికలన్నియు తీరాయట. ఇలా కొండ పై దేవుడు వెలిశాడన్న వార్త ఊరూరా పాకి అందరూ దర్శనానికి రావడం మొక్క డము భక్తుల కోర్కెలు తీరడము, పెరుమాండ్లు ప్రతి రోజు స్వామి వారికి పూజాధికాలు, నిర్వహించడము ద్వారా స్వామి మహత్యము తొందరలో అందరికి తెలిసి పోవడము జరిగింది. రోజులు గడిచిన కొలది శ్రీ పెరుమాండ్లు స్వామి ఆలోచించి శ్రీ సత్యనారాయణ స్వామి, రమాదేవి విగ్రహాలు పెద్దవి చేయించి భక్తుల సహకారముతో ఆలయ నిర్మాణము గావించి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి (1964) లో విగ్రహ ప్రతిష్ట చేశారు. కొండ పైకి వెళ్ళుటకై దారి, మంచి నీటి బావి త్రవ్వించారు. నాటి నుండి అసంఖ్యాక భక్తుల కోర్కెలు తీర్చుతూ శ్రీ స్వామి వారు నిత్య వినూత్న కళలతో వెలుగొందు చున్నాడు. ఈ దేవాలయము తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏకైక శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము. కొండకు దాదాపు 1.కి.మీ. దూరాన పరమ పవిత్రమైన గోదావరి నది ప్రవహిస్తున్నది. భక్తులు అందు స్నానమాచరించి శ్రీ స్వామి వారిని దర్శించుకొనుట పరిపాటి. ఈ దేవస్థానములో ఎక్కువ సంఖ్యలో శ్రీ స్వామి వారి వ్రతమును చేసుకుంటారు. కుంకుమార్చనలు, అష్టోత్తరము లు, అభిషేకము, హారతులు, ఇత్యాది అర్చనలు చేయించు కొని భక్తులు భగవదనుగ్రహ పాత్రులు అవుతున్నారు. గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగాణలో అపర అన్నవరంగా, మరో శబరిమలైగా పెరిన్నకగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది. కార్తీక పౌర్ణమి జాతర నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, కార్యనిర్వహ ణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు. మారహిత శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 5న కార్తీక పౌర్ణమి రోజున నిత్య హవనం, బలిహరణం, మహా పూర్ణాహుతి, యజ్ఞ పరి సమా ప్తి, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ తదితర ఉత్స వ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యం లో మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులు నడప నున్నారని ఈఓ శ్రీనివాస్ సంకటాల వివరించారు.

## క్రైస్తవ స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి

ప్రత్తిపాడు, వజ్రభారతి ప్రతినిధి ముఖే. వీరబాబు, నవంబర్ 3




**అన్నవరం ప్రజా జ్యోతి బివిస్వి ప్రసాద్** అన్నవరంలో నివసిస్తున్న క్రైస్తవ విశ్వాసులకు స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని జై భీమ్ మాల మహానాడు అధ్యక్షుడు తంతటి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శంఖవరం మండల తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక సంఘ కాపరి బుంగా ఏసుదాసు ఆధ్వర్యంలో సుమారు 100 మంది కలిసి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. గత 6070 సంవత్సరాలుగా క్రైస్తవ మృతదేహాలను ఏటిగట్టున పూడ్చి పెడుతున్నారని, వరదల సమయంలో సమాధులు చెదరిపోవడంతో దుర్వాసనలు వ్యాపించి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుంగా ఏసుదాసు తెలిపారు. న్యాయవాది రాయి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మతపరమైన స్మశానం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. మాల మహానాడు నాయకుడు పెయ్యాల సూర్యరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండి చిట్టిబాబు, భీమరాజు, పిల్లి బాబ్జి, మల్లవరపు నాగరాజు, గింజల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి మల్లేశ్వరి మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు



**బద్వేల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు సచివాలయ ఉద్యోగి మల్లేశ్వరి మృతికి కారణమైన వ్యక్తిని బద్వేల్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే 26.10.2025 తేదీన బద్వేల్ పట్టణంలో కోటిరెడ్డి నగర్ లో తన కుమార్తె అయిన మల్లేశ్వరి తన ఇంటిలో ఉరి వేసుకొని చనిపోయినట్లు బి. మఠం మండలం మల్లెగుడిపాడు గ్రామానికి చెందిన మల్లేశ్వరి తండ్రి మన్యం సుబ్బరామిరెడ్డి పిర్యాదు చేసినాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా సదరు మల్లేశ్వరి దిరసవంచ గ్రామ సచివాలయం లో పనిచేస్తుండగా, అదే సచివాలయం పరిదిలో వాలంటీర్ గా పని చేస్తున్న పీరయ్య అనే వ్యక్తీ తో పరిచయం అయ్యి చనువుగా ఉండినట్లు తెలిసింది, మల్లేశ్వరి వివాహం అయిన తరువాత కుడా "వుంటే నాతో వుండాలి లేకపోతే చావాలి" అని నాతో లేకపోతే గతంలో సన్నిహితంగా దిగిన ఫోటోలు ఆడియోలు వీడియోలు తన భర్త కు పంపుతానని, అని బెదిరించటం తో మల్లేశ్వరి ఒత్తిడికి గురి అయ్యి తన పరువు మరియు తన కుటుంబ పరువు పోతుందని భయపడి తన ఇంట్లోనే ఉరి వేసుకొని చనిపోయినట్లు కేసు విచారణలో తెలిసింది. అయితే బి మఠం మండలం రాజుపేట గ్రామానికి చెందిన ముద్దాయి పీరయ్య ఈ దినం 03.11.2025 తేదీన దిరసవంచ గ్రామ పంచాయతి వీఆర్వో ఓబుల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి వద్దకు తనంతట తాను లొంగి పోయి సదరు మల్లేశ్వరి చనిపోవుటకు కారణం నేనే అని తన నేరాన్ని ఒప్పుకున్నారు. సదరు వీఆర్వో గారు తన నేర ఒప్పుదల స్టేట్మెంట్ ను రికార్డు చేసి ఈ దినం అయిన 03.11.2025 తేదీన పోలీస్ స్టేషన్ కు వచ్చి తెలియజేయగా అర్బన్ సిఐ లింగప్ప సదరు కేసును నమోదు చేసి కేసులో ముద్దాయి అయిన పీరయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ జయరాం రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కానసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మోహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైన విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

# కడప నుంచి వరల్డ్ కప్ దాకా.. పేదరికం ఆమెను ఆపలేదు

శ్రీచరణి అసాధారణ ప్రయాణం..

**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఎర్రమల్లె గ్రామానికి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి.. భారత మహిళల జట్టులో మెరిసింది. ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ 2025లో భారత్ విజేతగా నిలవడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. మారుమూల పల్లెటూరు నుంచి రికార్డు సృష్టించిందామె. పేదరికం, కష్టాలు... అన్నిటినీ ఎదురించి దేశానికే గర్వంగా మారింది. ఐసీసీ మహిళల విభాగంలో భారత్‌కు మొట్టమొదటి ప్రపంచ కప్ అందించింది. ఆమెనే మహిళా క్రికెటర్ శ్రీ చరణిఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా క్రీడా రంగంలో పెద్దగా పేరున్న ప్రాంతం కాదు. కానీ, ఈ జిల్లాలోని వీరపునాయిని మండలం ఎర్రమల్లె గ్రామం నుంచి వచ్చిన నల్లపురెడ్డి. శ్రీ చరణి.. భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి పురుషుల లేదా మహిళల క్రికెట్‌లో ప్రపంచ కప్‌లో ఆడిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. కానీ, ఆమె ప్రయాణం అనేక కష్ట నష్టాల మధ్య సాగింది. 21 ఏళ్ల ఈ యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ క్రికెట్‌లోకి చాలా ఆలస్యంగా అడుగుపెట్టింది. వాస్తవానికి క్రికెట్ ఆమె మొదటి లక్ష్యం కాదు. చిన్నతనంలో ఆమె బ్యాడ్మింటన్, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపింది. అయితే 16 ఏళ్ల వయస్సులో మాత్రమే ఆమె క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయానికి ఆమె మామ కిషోర్ కుమార్ రెడ్డి ప్రధాన కారణం.ఆమె క్రికెట్‌ను ఎంచుకోకపోవడానికి ప్రధాన అడ్డంకులు ఆర్థిక సమస్యలు, కుటుంబం నుంచి మొదట్లో వచ్చిన వ్యతిరేకత. ఆమె తండ్రి చంద్రశేఖర్ రెడ్డి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో చిన్న ఉద్యోగిగా పనిచేసేవారు. క్రికెట్ జట్టు ఎక్కువగా పురుషుల క్రీడ కావడంతో ఆమె తండ్రి మొదట్లో చరణి నిర్ణయానికి మద్దతు ఇవ్వలేదు. తండ్రిని ఒప్పించడానికి ఆమెకు ఏడాది కాలం పట్టింది. చరణి చెప్పిన ప్రకారం.. ఆమె క్రీడా జీవితాన్ని ప్రారంభించే సమయంలో తన కుటుంబం అప్పులతో బాధపడేది. అయినప్పటికీ ఆ కష్టాలు తన ఆటపై ప్రభావం చూపకుండా ఆమె తల్లిదండ్రులు సహకరించారు. క్రీడా జీవితం ప్రారంభంలో శ్రీ చరణి మొదట ఫాస్ట్ బౌలర్‌గా శిక్షణ పొందింది. ఫాస్ట్ బౌలింగ్‌లో వికెట్లు లభించకపోవడంతో స్పిన్ బౌలింగ్‌ను ప్రయత్నించగా బాగా కలిసి వచ్చింది. ఆ తర్వాత ఆమె నెమ్మదిగా లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్‌గా మారింది.



కడప లాంటి మారుమూల ప్రాంతం నుంచి వచ్చి కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా సెలెక్టర్ల దృష్టిలో పడింది. అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపిక కావడం ఆమె అచంచలమైన పట్టుదలకు, కష్టపడే తత్వానికి నిదర్శనం. ఆర్థిక కష్టాలు ఆమె ఆశయాన్ని ఆపలేకపోయాయి.

# వైద్య విద్య ప్రయివేటీకరిస్తే విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం

**బద్వేల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన. మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రయివేట్ పాట్నర్ షిప్ (పి పి పి)లో చేర్చడం సరికాదని ఆలా చేస్తే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసినట్లు అవుతుందని. నేడు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిల భారత విద్యార్థి సంగం ఏఐఎస్ఎ కడప కన్వీనర్ బండి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక శు భాష్ గాయత్రీ కాలేజీ దగ్గర 300 మంది బైపీసీ విద్యార్థులతో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పి పి పి విధానాన్ని. ఏఐఎస్ఎ గా వ్యతిరేకిస్తున్నాం అని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని ఆ విధానాన్ని తీసుకు రావడం బంగారు కత్తితో గొంతు కోసుకోవడమే అని వారన్నారు ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తే అక్కడ వున్నా వనరులు వాడుకుని నాశిరకమైన మెడిసిన్ తయారు అవుతుందని దీని ద్వారా ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని వారన్నారు ఇప్పటికే రాష్ట్రంలో మొత్తమ్ 17 మెడికల్ కాలేజీలు వస్తే అందులో మొత్తం 7. కాలేజీలు పూర్తి అయ్యి మంచి ఇన్ఫ్రా స్ట్రాక్చర్ తో పూర్తి అయ్యి మెడికల్ సీట్లు ఓపెన్ అయ్యి విద్యార్థులు కుడా వైద్య విద్యను అభ్యశిస్తున్నారని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం 65% నిధులు కేటాయించిన మేము ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపలేము అనడము. నేను దర్శనీకున్ని అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారికి ఇది సరైనది కాదని వారన్నారు.




ఎందుకు ప్రయివేటేజేషన్ చేస్తున్నారు మీరు నిర్మిచ్చలేదానా లేదా గత ప్రభుత్వం లో వచ్చాయి అనా అని ప్రశ్నించారు వెంటనే ప్రయివేటు విధానాన్ని ఉపసంహారించుకుని జీవో నెంబర్ 590 ని రద్దు చెయ్యాలని లేని పక్షంలో విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం గా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ బద్వేల్ ఏరియా నాయకులు శంకర్, కార్తీక్, సురేష్ సాయి లతో పాటు. మరో 300 మంది బైపీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప ఉక్కుసాధనే లక్ష్యంగా పోరాడుదాం

**బద్వేల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాలబాటలో పయనిద్దామని కడప ఉక్కు సాధనే లక్ష్యంగా యువతకు ఉపాధి లక్ష్యంగా పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించడం జరిగింది . అదేవిధంగా నాలుగు రోడ్ల సర్కిల్ నందు డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ ఘనంగా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్ షరీఫ్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హాజరయ్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... 1980 నవంబర్ 1 2 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు.అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు.నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తె ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూతపడే విధానాలు తెచ్చి ఉద్యోగాలు పోయే విధంగా చేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నాడు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,అదనికి దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతున్నాడు అన్నారు.విభజన హామీల లో ప్రధానమైన కడప ఉక్కును కేంద్రం పూర్తిగా విస్మరించిందన్నారు. కడప ఉక్కు వస్తె ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. తద్వారా రాయలసీమ లో వలసలు తగ్గుతాయని అన్నారు.కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి ఏడాదికి 3000 భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు.రాబోవు రోజులలో విభజన హామీల సాధన కోసం,కడప ఉక్కు సాధన కోసం,ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల కోసం ఎన్నికల హామీల అమలు కోసం డివైఎఫ్ఐ గా పోరాటాలు సాగిస్తామని ఈ పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, బద్వేల్ రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు చాపలి సుధాకర్, గుర్రంపాటి రమణారెడ్డి, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ నవాబ్,ఆదిత్య, కె.వి దీక్షిత్ రెడ్డి, కృష్ణ, మనీష్ రెడ్డి, రియాజ్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలి

అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారికి ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత
ఏఐఎస్ఎరాష్ట్ర ఉపాధ్యక్షులుతుమ్మల లవకుమార్

**అన్నమయ్య జిల్లా నవంబర్ 3 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారికి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్ వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసేవిధానాన్నిఉపసంహరించుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాలను పాఠశాలలోకి వెళ్లకూడదు అని జీవో నెంబర్ 4 విడుదల చేయడం జరిగింది. ఆ జీవో నెంబర్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, పాఠశాలలు ఏమైనా నిషేధిత ప్రాంతాలుగా ఉన్నాయా అన్నారు.రాష్ట్ర



వ్యాప్తంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ని రద్దు పరచాలి,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ స్ నిధులను వెంటనే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతిగృహాలకి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి.కామన్ పీజీ సెట్ విధానాన్ని రద్దు పరచాలి.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న 3480 పోస్టులను భర్తీ చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులకు యువగలం పాదయాత్ర లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా నాయకులు రోహిత్,నాగార్జున,సన్నీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే భూమి పూజ



**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డ్ నందు ఐడియల్ స్కూల్ వద్ద 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్,మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్,రవి,చైతన్య,జనసేన జిలాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 మద్యం సీసాలు స్వాధీనం.



**రుద్రవరం నవంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్ముతున్న 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరంగ్రామానికి చెందిన కానాల తిమ్మయ్య అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో అతని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

రెండోవ కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



**దువ్వూరు నవంబర్ 03 ( ప్రజా జ్యోతి న్యూస్ )** కార్తీక మాసం రెండోవ సోమవారం సందర్భంగా దువ్వూరు మండలం పాత దువ్వూరులోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడిండ్ల పల్లె గ్రామానికి చెందిన ఆవుల పెద్ద వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భక్తులందిరికి శివాలయంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కాలభైరవ స్వామి మరియు కాళికామాత కు విశేష పూజలు



**ఆళ్లగడ్డ నవంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** కార్తీక మాసం రెండో సోమవారము ఉదయం ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన కాలభైరవ స్వామి, కాళికా మాత అమ్మవారు పునః ప్రతిష్టించిన రోజు సందర్భంగా ఉదయం నుండి భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరిగినది తీర్థ ప్రసాదాలు మరియు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ దేవాలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వెంకటసుబ్బయ్య దంపతులు, సురేష్ దంపతులు, పుల్లయ్య నాగరాజు భక్త మహా శీలు చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం 8 గంటల్లో మిస్సింగ్ బాలిక ఆచూకీ




**కాకినాడ జిల్లా నవంబర్ 03 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర** బాలిక మిస్సింగ్ కేసును సుమారు 8 గంటల వ్యవధిలో ఛేదించినట్లు ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న (02.11. 2025) మధ్యాహ్నం సమయంలో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక తన చదువు విషయంలో తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లో ఉన్న సుమారు రూ.15 లక్షల విలువైన బంగారం,రూ.50,000 నగదు తీసుకొని ఇంటి నుండి వెళ్ళిపోయింది.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ ఘటనపై తల్లిదండ్రులు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం తక్షణమే స్పందించి సెల్‌ఫోన్ టెక్నాలజీ సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు.ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో పోలీసులు భీమవరం ప్రాంతంలో బాలికను గుర్తించారు.8 గంటల వ్యవధిలోనే బాలికను బంగారం, నగదుతో సహా సురక్షితంగా కనుగొని ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు.ప్రత్తిపాడు పోలీసుల వేగవంతమైన చర్యపై స్థానికులు ప్రశంసలు కురిపించడంతో పాటు ఉన్నతాధికారులు అభినందించారు

# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్



**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 223 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎస్పీ గారు పేర్కొన్న ముఖ్య అంశాలు**

పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడము బడుగు బలహీన వర్గాల మీద కక్ష సాధింపు చర్య.




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కూడేరు మండలం ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పద్ధతి బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థుల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. మెడికల్ కోర్సు చేయాలి అని అంటే లక్షల్లో ఫీజులు కట్టాల్సిన పరిస్థితి. ఈ మెడికల్ కోర్సులను బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులోకి తేవాలని సదుద్దేశంతో వైయస్ జగన్ గారు 17 మెడికల్ కాలేజ్ ను నిర్మాణంలోకి తీసుకొని వచ్చే సదుద్దేశంతో ముందరకు వెళితే ఈ కూటమి ప్రభుత్వం నాలుగు వేల కోట్లు ఖర్చు పెట్టడానికి వెనకడుగు వేసే పరిస్థితి. ఈ 17 మెడికల్ కాలేజ్ ప్రైవేటు పరం చేయకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉంటే బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉచితంగా చదువుకొని డాక్టర్లుగా తయారు అయ్యేవారు. ఈ కూటమి ప్రభుత్వానికి ఒకటి చెప్పదలచుకున్నా ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దు అని వ్యతిరేకిస్తారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు మెడికల్ కోర్సులు చేయకూడదని ప్రైవేటీకరణ చేస్తారు . మీ పిల్లలేమో చదువుకోవాలి ఎంబిబిఎస్ డాక్టర్లు కావాలి. బడుగు బలహీన వర్గాల ప్రజలు అడక్కుతినాలా అని ప్రశ్నిస్తున్న ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచక పాలనకు చరమగీతం పాడే విధంగా కోటి సంతకాల సేకరణలో మనందరం పాలపంచుకుందాం. ఈ కూటమి ప్రభుత్వాన్ని ఎండ గడుదాం.

# నవంబర్ 4,5 తేదీలలో విజయవాడ నందు రాష్ట్ర సమితి సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చిస్తాం

**చేవెళ్లలో తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో 24 మంది చనిపోయారు వారికి సిపిఐ పార్టీ సంతాపం తెలుపుతుంది.చనిపోయిన వారి కుటుంబానికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్**




**గుంతకల్లు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసి మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ నవంబర్ 4వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం,విజయ వాడ లో జరుగుతుంది అదే విధంగా నవంబర్ 5వ తేదీన రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కూడా జరుగుతుంది.ఈ రెండు సమావేశాల్లో కూడా మా జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ పాల్గొంటారు. ముఖ్యంగా 26 జిల్లాల నుండి సమితి సభ్యులు కూడా సమా వేశంలో పాల్గొంటారు.ప్రధానం గా ఈ సమావేశాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురిం చి చర్చించి,రానున్న స్థానిక సంస్థల్లో మరి ఎలాంటి రాజకీ య విధానాన్ని సిపిఐ అవలిం బపోతునటివంటి విషయాన్ని ఈ సమావేశంలో చర్చించబో తున్నాం.ఇప్పటికే మా పార్టీ దేశవ్యాప్తంగా బిజెపి దాని, మిత్ర పక్షాలను ఓడించడానికి అన్ని రాష్ట్రాల్లో ప్రయత్నిస్తా ఉంది. ఇప్పుడు బీహార్ రాష్ట్రం లో జరగబోయే ఎలక్షన్లలో కూడా బిజెపి దాని మిత్రులను ఓడించడానికి మహా ఘట్ బంధన్ అనే వేదిక ఏర్పాటు చేసి అన్ని సెక్యురల్ పార్టీలు కలసి ఉమ్మడిగా బిజెపి దాని మిత్ర పక్షాలను ఓడించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. అదేవిధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీతో కలిసి ఎన్డీఏ కూటమిని ఏర్పాటుచేసిన పార్టీలను ఓడించడానికి రాష్ట్రంలో ఉన్న బిజెపి కూటమి వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్, సిపిఎం, వైఎస్ఆర్, బి.ఎస్.పి లాంటి సెక్యులర్ పార్టీలు విడివిడిగా ఎన్ డి ఏ పాలనకు వ్యతిరేకంగా ఆయా సమస్యల పైన ఆందోళన నిర్వహిస్తున్నాయి.ఈ పార్టీలు అన్నీ కూడా ఏకమై ఎన్నికలలో పోటీ చేయడమా? లేకపోతే గతంలో లాగా ఇండియా కూటమి పార్టీలతోనే కలిసి పోటీ చేయడమా? లేకపోతే ఇప్పుడున్నటువంటి ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక చర్యలకు ముగింపు కోసమైనా కూటమి పార్టీలకు సరైన గుణపాఠం చెప్పడానికి అన్ని పార్టీలను ఏకం చేసి సమైక్యంగా పోటీ చేయడమా లాంటి, విషయాలను మా పార్టీ సమితి సమావేశాలలో చర్చించబోతు న్నాం ఇప్పటికే మా ప్రతిపక్ష పార్టీలు పోలవరం ఎత్తును తగ్గించడం లోను, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుక రణ చేయడం లోను, ప్రజల పైన కూడా విపరీతమైన ధరలు కూడా తగ్గించకుండా ఉండటం లోను,రైతులకు గిట్టుబాటు ధరలు లభించ నందు వల్ల,ఈ విషయాలు అన్నిటి పైన ప్రతిపక్షాలకు ఒకే రకమైన అభిప్రాయం ఉంది. ఇలాంటి విషయాలు రాష్ట్ర సమితి సమావేశంలో చర్చించ, నిర్ణయించబోతున్నాం.ఆ విధంగా రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధమవు డానికి మా పార్టీ రాష్ట్ర సమావేశంలో చర్చించబోతు న్నాం.ఈ పత్రిక గోస్ట్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ బి.గోవింద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ మురళి కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్,సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.గోపీనాథ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు వి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, నిరుద్యోగ రక్కసి పై యువజనులంతా ఐక్యంగా పోరాడాలి




**పోడూరు, నవంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువజనులంతా ఐక్యంగా పోరాడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.ఎన్ శర్మ పిలుపునిచ్చారు.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట లో డి.వై.ఎఫ్.ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం స్థానిక సంత మార్కెట్ నందు డి.వై.ఎఫ్.ఐ జెండాను శర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డి.వై.ఎఫ్.ఐ ఆచంట మండల నాయకులు తమరాపు దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ 1980 వ సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలోని లుథియానా లో డివైఎఫ్ఐ సంఘం ఏర్పడిందని వివరించారు."అందరికీ విద్య - అందరికీ ఉపాధి" నినాదంతో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు డివైఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు దేశంలోని యువజనుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న అగ్రగామి ప్రజాతంత్ర యువజన సంఘం డి.వై.ఎఫ్.ఐ మాత్రమేనని తెలిపారు. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న డ్రగ్స్,గంజాయి, మద్యం,జూదం లాంటి వ్యసనాలు, యువత శక్తిని నిర్వీర్యపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు దేశంలో నానాటికి పెరుగుతున్న తీవ్రమైన నిరుద్యోగ సమస్యతో యువత సతమతమవుతున్నారని ఈ అసమానతలకు కారణమైన ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా యువతీ యువకులు నిరుద్యోగ సమస్యపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉన్న పరిశ్రమలన్నీ ప్రైవేటు వ్యక్తులకు గంపగుత్తగా తాకట్టుపెట్టి లేని పరిశ్రమలన్నీ వస్తున్నట్లు యువతి యువకులను, విద్యార్థులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేసి జిల్లా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఉపాధి లేని యువతీ యువకులకు తక్షణమే నిరుద్యోగ భృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కడలి రమణ ఏ.సురేష్ బాబు, బి.దుర్గాప్రసాద్, పి పల్లపురాజు, జి.లాల్ బాబు, మానసి,సామ్యూల్, దిలీప్ కుమార్ షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అర్జీలు పరిష్కరించండి

మీకోసం కార్యక్రమంలో - తహసీల్దార్ సంజీవ రెడ్డి




**దువ్వూరు నవంబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్ ) :** మీకోసం కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి అధికారులకు సూచించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల మండల అధికారులు అధికారులకు నీర్ణిత సమయంలో పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి, పంచాయతీ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి మరియు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.మీకోసం కార్యక్రమంలో కృష్ణంపల్లె గ్రామం నుంచి ఒక అర్జీను స్వీకరించామని తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.

## జోగి రమేష్ అరెస్టు కు ఖండన



**కుక్కునూరు,ప్రజా జ్యోతి నవంబర్ 3** :మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు పట్ల వైసీపీ నాయకులు అక్రమ అరెస్టు అంటూ మండిపడుతున్నారు.ఈ సందర్భంగా పోలవరం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ చంటి నాయుడు మాట్లాడుతూ,మొన్న శ్రీకాకుళం జిల్లా,పలాస నియోజకవర్గంలోని కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని ఈ విషాద ఘటనను పక్కదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం రాజకీయ దుష్ప్రచారానికి పాల్పడుతోందని విమర్శించారు.ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నంలో భాగంగా,లిక్కర్ కేసు పేరుతో మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వ తీరుకు నిదర్శనం అని అన్నారు.జోగి రమేష్ గతంలోనే ఈ లిక్కర్ కేసుతో తనకు సంబంధం లేదని సాక్షాత్తు కనకదుర్గమ్మ అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేసిన విషయం అందరికీ తెలిసిందే అని గుర్తు చేశారు.ఒక బీసీ నాయకుడిని రాజకీయంగా దెబ్బతీయాలన్న ఉద్దేశంతో అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమే అని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా కూటమి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతుల కష్టాలు,ధరల పెరుగుదల,గిట్టుబాటు ధర కల్పించకుండా ఇలాంటి అంశాలపై స్పందించకుండా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టడం బాధాకరం అని చంటినాయుడు ఖండించారు.

## ప్రొద్దుటూరు లో ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను సందర్శిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి




**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** గత వైఎస్సార్ ప్రభుత్వ లో ప్రొద్దుటూరు ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఉచిత ప్రవేశము ఏర్పాటు చేసాము.రెండు కోట్ల ఇరవై లక్షల కు టిడిపి నాయలు వేలం పాడారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత వేలం పాడిన డబ్బులు కట్టకుండా ఏగవేశారు. 45 రోజుల మునిసిపల్ స్థలంలో నిర్వహించారు. ఇంకా 90 లక్షలు డబ్బులు మునిసిపాలిటీ కట్టాలి.కమిషనర్ నిర్లక్ష్యంగా ఉండటం,టీడీపీ నాయకులకు అనుకూలంగా నడుచుకుంటున్నారు. వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించాము. 90 లక్షలు డబ్బులు కట్టే వరకు రిలే నిరాహారదీక్ష చేస్తాను. రేపు రిలే దీక్ష చేపట్టనున్నమాజీ ఎమ్మెల్యే రాచమల్లు తో పాటు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఎగువ శోభ.దిగువ శోభ గ్రామాలరహదారి.

**చర్యలు చేపట్టని అధికారులురాకపోకలకు ప్రజలకు ఇక్కట్లు.**

**తక్షణ చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శ్యామ్ విజ్ఞప్తి.**



**అనంతగిరి మండలం. నవంబర్ 2. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామ పంచా యతీపరిధి బీస్ పురం గ్రామం నుండి మొదలుకొని ఎగువ శోభ గ్రామం మీదగా దిగు శోభ గ్రామం వరకు కోట్లాది రూపాయలతో నిర్మించిన ప్రజా రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాను కారణంగా ఎగువ శోభ. దిగు శోభ గ్రామాలకుమధ్యలో రహదారిపై కొండ చర్యలు విరిగిపడి మట్టి దిబ్బలు కప్పి వేయడంతో రహదారి మొత్తం మూసుకుపోయిందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గ్రామపంచాయతీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకుకలిసి తెలిపారు రహదారి మొత్తం ముసుగు పోవడం వల్ల వాహనాలు రాకపోకలే కాకుండా ప్రజలు తిరగడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. నేటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలతో కలిసిస్వయంగా మట్టిదిబ్బలు బండరాలు తొలగిద్దాంఅన్న మనుషులు చేయలేని పరిస్థితిలో రహదారి ఉందని బుల్డోజర్ శ్యామ్ తో పనులు జరుగుతాయి తప్ప వ్యక్తులతో జరగవని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని రహదారి బాగు చేయాలని అధ్యక్షుడు శ్యామ్ విజ్ఞప్తి చేశారు.

# కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేద్దాం..

**కాలుష్యాన్ని నివారించండి.. పర్యావరణాన్ని రక్షించండి.**

**జల,ధ్వని, వాయువు, నేల కాలుష్యాల పై అవగాహన సదస్సు**

**పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణకై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ.**




**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1, స్పెషల్ క్యాంపు డే-5 లోని భాగంగా.. జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ఇస్లాంపురం నందు 'కాలుష్య నివారణపై' పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపులో జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి పి.సనావుల్లా మాట్లాడుతూ..ఆరోగ్యకరమైన సమాజం కోసం.. కాలుష్య రహిత సమాజం ఎంతో అవసరమని.. అందుకోసం.. జల, ధ్వని, వాయువు కాలుష్యాలను తగ్గించాలని... అందులో ధ్వని కాలుష్యాన్ని తగ్గిస్తే జీవితం నెమ్మదిస్తుంది. వాహనాలు విపరీతంగా వాడకం వలన ధ్వని, వాయువు కాలుష్యం అధికం అవుతుందని... వారి వినియోగం తగ్గించాలని, డి.జే.ల పేర్లతో విపరీతంగా ధ్వని కాలుష్యం చేస్తున్నారని దీని వలన మరణాలు కూడా సంభవిస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రమైన గాలి ప్రతి ఒక్కరి హక్కు, పొగ తగ్గించు ప్రాణాన్ని రక్షించు అని తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ " పర్యావరణాన్ని కాపాడితే ఊపిరిని కాపాడినట్లేనని , నీరు కలుషితం చేస్తే మన భవిష్యత్తు కలుషితం అయినట్టేనని, ప్రతి నీటి బొట్టులో జీవనం ఉందని,నీటిని కలుషితం చేయడం అంటే జీవరాశులను నాశనం చేయడమేనని, భూమి పవిత్రతను చెడగొట్ట వద్దు అని వివరించారు.మధక ద్రవ్యాలు,

**టొబాకో.. కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ...**
"టొబాకో వాడటం వలన, సిగరెట్ ,చుట్టలు కాల్చడం వలన,గుట్టకా, హన్స్, తమలపాకు పొడి తదితర టొబాకు వలన మానవాళికి క్యాన్సర్, గుండెపోటు, ఊపిరితిత్తుల వ్యాధులు, అంధత్వం, వందత్వం వంటి అనేక రకాల వ్యాధుల సమస్యలు తలెత్తుతాయి అని వివరించారు. టీ.బి.కౌన్సిలర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ టీబి ఒకరి నుంచి మరొక ఒకరి సంక్రమించే వ్యాధిని, ట్యూబర్కిలోసిస్ బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని... దీనిని అశ్రద్ధ చేస్తే ప్రాణాంతకం అవుతుంది అని తెలియజేశారు. అనంతరం ఇస్లాంపురం లోని శివాలయం వీధిలో ర్యాలీని నిర్వహించి, స్కూలు విద్యార్థులకు, చుట్టుపక్కల ప్రజలకు కాలుష్యం యొక్క పరిణామాలు గురించి అవగాహన కల్పించారన్నారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు ఉపాధ్యాయులు కలసి మానవ హారం ఏర్పరచి కాలుష్యం నివారణ మనందరి బాధ్యత అని... ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాలనారాయణ ,యూనస్, లలిత, సువర్ణ ,మేఘన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త లకు అభినందనలు తెలియజేసిన అప్పుష్మ అధ్యక్షులు




**ఆళ్లగడ్డ నవంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్** మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా భారత జట్టుకు మరియు ఎల్వి ఎం 3 బాహుబలి రాకెట్ విజయవంతం అయినా సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హై స్కూల్ డైరెక్టర్ హేమలత రెడ్డి గారి సహకారంతో ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థులు హెచ్ఎం డిఎం భాష, టీ ఇమ్రాన్ భాష, రాజు, ఫాతిమా బేగం, వరలక్ష్మి, ప్రత్యూష, కాశీం, సద్దాం ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి ప్రజ్ఞ స్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు బల బాహుబలి, భళారే యువ మహిళ శక్తి, నింగిలోకి దూసుకెళ్లిన ఎల్విఎం 3, విశ్వ విజేతగా నిలిచిన భారత వనిత అంటూ బ్యానర్ తో మరియు జాతీయ జెండాలతో జయహో ఇస్రో, జయహో భారత్, భారత నారీ జయహో, భారత్ మాతాకీ జై, అదరహో శ్రీ చరని, అధరహో దీప్తి శర్మ , అదరహో షే పాలి వర్మ, అధరహో హర్మన్ ప్రీత్ అంటూ నినాదాలతో శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ బాహుబలి రాకెట్ గా పేరుపొందిన ఎల్విఎం 3 బరువు గల ఉపగ్రహ ప్రయోగం నింగిలోకి దూసుకెళ్లి విజయవంతం కావడం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కు ఇస్రో శాస్త్రవేత్తలకు వందనం అభివందనం వారి కృషి మహోన్నతమైనది నారీశక్తి జాగృతి భారతజాతికి ప్రగతి స్ఫూర్తిగా మహిళల వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత జట్టు దక్షిణాఫ్రికా చెట్టుపై హర్మన్ ప్రీత్ సేన సాధించిన అత్యద్భుత విజయానికి వందనం అభివందనం శుభాకాంక్షలు ముఖ్యంగా మన తెలుగుజాతి అమ్మాయి మన ప్రాంతమైన కడపకు చెందిన తెలుగు అమ్మాయి శ్రీ చరని కీలక వికెట్ తీసి విజయంలో ప్రముఖంగా నిలిచినందుకు ప్రత్యేక అభివందనలు శుభాకాంక్షలు అపుస్మా ఆళ్లగడ్డ యూనిట్ తరపున తెలియ జేయడం జరిగింది.

# డీఎస్సీకి ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణం రిలీవ్ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి**



**బద్వేల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** మెగా డీఎస్సీ-2025 కు ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణమే రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసింది. సోమవారం సాయంత్రం కడపలోని జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలువురు గ్రామ సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శులుగా, వార్డ్ వెల్ఫేర్ అధికారులుగా పనిచేస్తూ మెగా డీఎస్సీ-2025 లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారన్నారు. వారు ఉపాధ్యాయులుగా నియామకం పొంది నెల రోజులైనప్పటికీ సంబంధిత అధికారులు రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయ నియామక పరీక్ష రాయకమునుపే నిబంధనల మేరకు సంబంధిత శాఖధిపతికి అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుని, వారి అనుమతి పొందిన తర్వాతనే మెగా డీఎస్సీ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. మెగా డీఎస్సీలో ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం 2025 అక్టోబర్ 3 వ తేదీ నుండి 10వ తేదీ వరకు 8 రోజులపాటు శిక్షణ కూడా నిర్వహించిందని పేర్కొన్నారు. శిక్షణకు హాజరయ్యే సందర్భంలో కూడా వారు పనిచేస్తున్న సచివాలయ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అక్టోబర్ 2వ తేదీ తమను రిలీవ్ చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారన్నారు. ఎంపీడీవోల ద్వారా కవరింగ్ లెటర్స్ తీసుకొని జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చారన్నారు. అయితే జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లి, వారి ఆదేశాల మేరకు రిలీవింగ్ ఆర్డర్స్ ఇస్తామని చెప్పారని తెలిపారు. కానీ ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.దీంతో రిలీవింగ్ ఉత్తర్వులు రానందువల్ల గతంలో వారు పని చేసిన మండల కార్యాలయ అధికారులు అక్టోబర్ నెలకు సంబంధించి ఎన్ని రోజులకు జీతభత్యం చెల్లించవలెనో స్పష్టంగా తెలియదని పేర్కొంటూ వారు పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించలేదన్నారు. అలాగే కొంతమందికి అరియర్ బిల్స్ కూడా పెండింగ్లో ఉన్నవని తెలియజేశారు. దీంతో సచివాలయ ఉద్యోగులుగా పనిచేస్తూ డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరి సమస్యను తక్షణం పరిష్కరించేందుకు, వారికి రిలీవ్ ఉత్తర్వులు ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శి ఎస్.ఏజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, గాజులపల్లి గోపీనాథ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఎస్సీ , ఎస్టీ కాలనీ వాసుల చిరకాల వాంఛ

**- జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయి పనులు ప్రారంభం**


**- ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి లక్ష్యం**

**- టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలోని ఎస్సీ , ఎస్టీ కాలనీ వాసుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. ఆమదాలవలస శాసనసభ్యులు , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు రూ. 16 లక్షల అంచనా వ్యయంతో సోమవారం నాడు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు కొళాయి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి చంద్రబాబు ఎల్లవేళలా ముందంజలో ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఎటువంటి రాజకీయ కక్ష సాధింపులు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దేనని పేర్కొన్నారు.ప్రతీ ఇంటికి ప్రతీ ఆడబిడ్డకు కష్టం లేకుండా మంచినీరు సరఫరా చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు . ఆ హామీ ల మేరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే గ్రామంలోనే మంచినీటి ట్యాంకు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కె చిన్నం నాయుడు , గొల్లయ్య , మహేష్ ,ప్రకాష్ రావు , మనోహర్ రావు , మాధవ రావు , కూటమి నాయకులు , కార్యకర్తలు , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మినర్వా విద్యార్థులు స్టేట్ లెవెల్ గేమ్స్ కు ఎంపిక.





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ది 03.11.2025 పెద్దాపురంలో జరిగిన అండర్ 17 ఆటల పోటీల్లో మినర్వా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పి ఈ టి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ పెద్దాపురంలో జరిగిన అండర్ 17 పోటీలలో మా విద్యార్థులు రాజేష్ కబడి నందు, అవినాష్ షార్ట్ పుట్ నందు ,సుషిత షాట్ పుట్ నందు రేపు జరగబోయే స్టేట్ లెవెల్ పాల్గొంటారని తెలియజేశారు. మినర్వా చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ , హెచ్ఎం మహేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ కుమార్ వీరిని అభినందించారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి :

**బివిఎస్ రైతు సంఘం మండల అధ్యక్షుడు దూదెకొండ బి.శివన్న**



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ మండలం బోయ వాల్మీకి సమితి బివిఎస్ రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దూదెకొండ శివన్న, పుచ్చకాయల మాడ కాశిన్న మాట్లాడుతూ పత్తికొండ మండల పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా రైతులు వేసిన పత్తి, ఉల్లి, టమోటా, వేరుశనగ, ఆముదం పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంటలు మునిగి పోయి పత్తి బోల్స్ చెడిపోవడం వల్ల రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రతి రైతు ఎకరాకు 20 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగింది కాబట్టి ప్రభుత్వం ఎకరాకి 20 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలి. పత్తికొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంటనష్ట పరిశీలన చేయించాలి. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ నిధులు విడుదల చేయాలి. అదే విధంగా, వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పత్తికొండ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో పంట నష్టాన్ని అంచనా వేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పుచ్చకాయల మాడ రాముడు,చక్రాల శ్రీను, పెద్దహుల్తి తాయన్న,బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## కడప నగరాన్ని అభివృద్ధి పరచడంలో ముందుండి...



**కడప నవంబర్ 3(ప్రజా జ్యోతి న్యూస్)** కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈస్ట్ జోన్ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన ముందుగా కడప మునిసిపల్ మెయిన్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.తరువాత కమిషనర్ కృష్ణ సర్కిల్ వద్ద నూతన ట్రాఫిక్ సిగ్నల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నగర అభివృద్ధి విభాగాల ఇంజినీర్లు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ, "కడప నగరాన్ని అభివృద్ధి పరచడంలో ముందుండి, ప్రతి విభాగం సమన్వయంతో ముందుకు సాగుతుంది" అని తెలిపారు.

## అన్నదానం మహా దానం

**- యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ రావు**

**- ఘనంగా అక్కమాంబ తల్లి పేరంటాల గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమం**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ అక్కమాంబ పేరంటాల బోనాల ఉత్సవం తొలి సొమవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరకు బోనాల ఉత్సవం ముగింపు సందర్భంగా సోమవారం నాడు అక్కమాంబ పేరంటాల గుడి ఆవరణంలో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తల్లి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహా గొప్పదనం అన్నారు. అన్నాన్ని ఎవరూ వృధా చేయకూడదని ఒక్క పూట కూడా అన్నం లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని , అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించాలని తెలిపారు.

# మెట్ట ప్రాంతాన్ని డెల్టా ప్రాంతంగా పేరు మారుస్తామని హామీ

ప్రజాసేవకే జీవితం అంకితం.. వి పి ఆర్ ఫౌండేషన్ .
పి ఆర్ నేత్ర మొబైల్ వాహనం రామపురంలో ప్రారంభం...
ప్రజల సమస్యలు తీర్చేందుకే రాజకీయాల్లోకి వచ్చాం...
ప్రజల కష్టాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా, సేవా మార్గాలను ఎంచుకుంటున్నాం.. ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి..
ముఖ్య అతిథులను గజమాలతో ఘన స్వాగతం పలికిన మండల నాయకులు





**వరికుంటపాడు నవంబర్ 3 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్** ప్రజాసేవకే నా జీవితం అంకితమని పి ఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం రామపురం గ్రామంలో వి పి ఆర్ నేత్ర ప్రారంభోత్సవ కార్యక్రమమును మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అధ్యక్షతన జడ్పిటిసి రావెల నాగేంద్ర ఆధ్వర్యంలో మండల నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి వి పి ఆర్ ఫౌండేషన్ అధినేతలు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మరియు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ముందు గా స్థానిక టిడిపి నాయకులు ముఖ్య అతిధులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మరియు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్జలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఏ కార్యక్రమం మొదలుపెట్టిన ఉదయగిరి నుండే ప్రారంభిస్తానని అందులో భాగంగా ఈరోజు విపిఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని రామాపురం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వాహనం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు విడతల వారీగా వస్తుందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో కంటి చూపు చాలా ముఖ్యమని, గతంలో ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చిన నన్ను ఒక పెద్దాయన కంటి చూపు లేదని అడిగారన్నారు. అప్పుడు నా మతిలో విలువైన కంటిచూపు ప్రజలకు అందించాలని నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు వాహనాన్ని తయారు చేయించామని తెలిపారు. జర్మనీ టెక్నాలజీతో వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2016లో విపిఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని మొదటిగా వింజమూరు మండలం జనార్ధన పురం నుండి అమృత ధార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. నియోజకవర్గంలో 36 వాటర్ ప్లాంట్లు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా స్థాపించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 200 పైన విపిఆర్ అమృత ద్వారా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ట్రై సైకిళ్లను వికలాంగుల కోసం పంపిణీ చేయడం జరిగిందన్నారు. దానిద్వారా వికలాంగులు చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతూ జీవిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో 156 ట్రైసైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నా జీవితం సేవకే అంకితం అని, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రతి పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతోనే నియోజకవర్గంలో అన్ని పనులు చేయగలుగుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి వెలుగొండ జలాలను ఉదయగిరి కి తీసుకు వస్తామన్నారు. అదేవిధంగా సోమశిల హై లెవెల్ కెనాల్ త్వరగా పూర్తయ్యేందుకు కృషిచేసి మెట్ట ప్రాంతాన్ని డెల్టా ప్రాంతంగా పేరు మారుస్తామని హామీ ఇచ్చారు. విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పథకాన్ని మొదట కోవూరు నుండి ప్రారంభించాలనుకున్నప్పటికీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు రామాపురం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. మెట్ట ప్రాంత ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజాసేవ చేయాలని వేమి రెడ్డి తపన పడతారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నేను నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ విద్య, వైద్యం, అమృత ధార, ట్రై సైకిల్, నేత్ర ఇంకా అనేక పథకాలను రూపుదిద్దడం జరిగిందని, ప్రతి పథకాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. పి పి ఆర్ నేత్ర మొబైల్ వాహనం ప్రతి గ్రామానికి వస్తుందని, గ్రామ నాయకులు, అధికారులు దగ్గరుండి కంటి చూపు లేని వారికి, చూపు మందగించిన వారికి, చూపు వచ్చేలాగా చేసి విపిఆర్ ఫౌండేషన్ నేత్రాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కంటి పరీక్షలు చేయడంతో పాటు, అవసరమైన వారికి విలువ కలిగిన అద్దాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మభూమి పై ప్రేమతో అమెరికా నుండి ఉదయగిరి కి వచ్చి కాకర్ల చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందిఎమ్మెల్యే అయ్యారన్నారు. ఆయన సేవ దాతృత్వం మరువరానిదని తెలిపారు. అనంతరం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వి పి ఆర్ నేత్ర పథకాన్ని ఉదయగిరి నుంచి ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఉదయగిరి అంటే అమితమైన ప్రేమ అని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 36 వాటర్ ప్లాంట్లు అందించడంతోపాటు 156 ట్రైసైకిళ్లను వికలాంగులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపీ హోదాలో ఉన్న వేమిరెడ్డి ఇప్పటికే అనేక పర్యాయాలు ఉదయగిరిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు సొంత నిధులతో ఏర్పాటు చేసిన అమృత ధార మరియు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. గతంలో ఉన్న ఎంపీలు నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారో ప్రజలకే తెలుసునన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు అందించడం తోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి పథకాలను అందించాలని కోరారు. ప్రతిపక్ష నాయకులకు పని లేకుండా ఉండడంతో పసలేని విమర్శలు చేయడం, పని కట్టుకొని అసత్య ప్రచారాలు చేయడం పరిపాటిగా మారిందని, ప్రజాక్షేత్రంలో ప్రజలు బుద్ధి చెప్పిన వీరి బుద్ధి మారలేదని, దేవుడు వారికి బుద్ధిని ప్రసాదించాలని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు కన్నెత్తి కూడా చూడని నాయకులు, అధికారం లేనప్పుడు వచ్చి అర్థం, బర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆయన కుమారుడు అభినయ రెడ్డి బెంగళూరులో కూర్చుని నేను కనిపించలేదని మాట్లాడుతున్నారని, నాకు బెంగళూరులో పనిలేదని, నేను నియోజకవర్గంలో ఉంటానని, వారు ఉదయగిరి కి వస్తే నేను కనబడతానని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కనిపించే దేవుళ్ళని కష్టమొస్తే దేవుడికి చెప్పుకుంటామని కాని దేవుడు కష్టం తీరుస్తాడో లేదో తెలియదు గాని వీరు మాత్రం జిల్లా మరియు నియోజకవర్గ ప్రజల కష్టాలను తీరుస్తున్నారని తెలిపారు. ఎంపీగా వేమిరెడ్డి ఎమ్మెల్యే కాకర్ల ను గెలిపించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో కూడా వారికి అండగా ఉండి ఉదయగిరి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్సీ రమణారెడ్డి, వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, రామాపురం సర్పంచ్ ఆరి కొండ పెంచలమ్మ, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, డైరెక్టర్లు మానం కొండలరావు, వెంకట్, గ్రామ అధ్యక్షులు పొద మాధవరావు, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, జనసేన అధ్యక్షులు రసూల్, ఆరికొండ వెంకటరత్నం,ఆంధ్రా బాల గురవారెడ్డి,సంధి రెడ్డి లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్, కోకొల్లు వెంకటరత్నం, వేమూరి మధు, సంధి రెడ్డి నాగేశ్వరరావు, జిఎంకే రాయుడు, టెలికాం అడ్వైజరి డైరెక్టర్ తాటికొండ అనూష, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆవుల అరుణమ్మ, 8 మండలాల మండల కన్వీనర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బిజెపి మండల అధ్యక్షులు, జనసైనికులు, కార్యకర్తల, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## సమయపాలన లేని రేషన్ దుకాణం...డీలర్

- నిర్ణీత సమయాల్లో దుకాణం తెరవకపోవడంతో గంటల తరబడి ఎదురు చూస్తున్న లబ్ధిదారులు...
- ఇష్టారాజ్యంగా దుకాణం

మూసివేత, రేషన్ పంపిణీపై అధికారుల పర్యవేక్షణకు గ్రామస్తుల డిమాండ్...



**వరికుంటపాడు నవంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి కె.సంతోష్)** ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని ఆంధ్రావారిపల్లి, జంగం రెడ్డిపల్లి వరికుంటపాడు మెయిన్ లో ఉన్న రేషన్ షాపులు ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు మూత వేస్తారో..? తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు. షాపులు సమయాపాలన షాపులు తీయకుండా రామకృష్ణ వచ్చినప్పుడు షాపులు తెరుస్తూ ఉన్నారు. ఏ సమయంలో తీస్తున్నారు తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు పేద ప్రజలకు అందించవలసిన రేషన్ బియ్యాన్ని ఇవ్వకుండా వారిష్టారాజ్యంగా డీలర్లు వ్యవహరిస్తున్నారని. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రేషన్ షాపు డీలర్ల మీద తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రా వారి పల్లి జంగం రెడ్డిపల్లి వరికుంటపాడు లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పెంచలకోన శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపనకు సన్నాహాలు...



**నెల్లూరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి దేవస్థాన పునర్నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన తేదీల ఖరారుపై చర్చించేందుకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, ఆలయ ప్రధాన పురోహితులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా వారు ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన వివరమైన ప్రణాళికా రూపకల్పన ను మంత్రి గారికి సమర్పించి, ఆలయ విస్తరణ, మండప నిర్మాణం, గర్భగృహ పునర్నిర్మాణం, ప్రాకారాలు, యజ్ఞశాల, గోపుర నిర్మాణం తదితర అంశాలను వివరించారు. కార్యనిర్వాహణ అధికారి మంత్రి ఆనం కు వివరిస్తూ : "అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన విషయం అని, దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ పనులు నాణ్యతతో, శ్రద్ధగా పూర్తి చేసే దిశగా అధికారులు ఉన్నామని " మంత్రి కి తెలిపారు. అలాగే నిధుల ద్వారా ఆలయ పునర్నిర్మాణ పనులు శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు త్వరలోనే ప్రాజెక్టు రూపకల్పనకు తుది ఆమోదం పొందిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు,ఇంజనీరింగ్ విభాగ అధికారులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయ ఉంటే ఏదైనా సాధించవచ్చు

- కార్తీక మాసంలో అమ్మవారి దీక్ష ఆచరిస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయి
- భవానీలకు మాలధారణ చేసిన గురుభవానీ కాపల ప్రసాద్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**అత్యంత పవిత్రమైన కార్తీకమాసంలో అమ్మవారి మాలా ధారణ చేస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయని శ్రీకాకుళం జిల్లా అఖిల భారత భవానీ దీక్ష గురుపీఠం ట్రెజరర్ అయినటువంటి కాపల ప్రసాద్ గురుభవానీ పేర్కొన్నారు. సోమవారం నాయుడు సుమారు 15 గ్రామాలకు చెందిన పలువురికి అత్యంత భక్తిశ్రద్ధలతో భవానీ మాలధారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో పరమేశ్వరుడిని ,అమ్మవారిని నియమ నిష్ఠలతో వేడుకుంటే అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ప్రతీ ఒక్కరూ భవానీ మాలను ధరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం..



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన "ప్రజా ఉద్యమం" కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు..ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారు. మీరు చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి..కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దురదృష్టితో ముందుకు వెళ్తున్నారు అని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు చేయలేదా..? ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు..

# మహిళ మెడలో నుంచి బంగారం అపహరణ ముగ్గురు నిందితుల అరెస్ట్





**తాళ్లపూడి ,నవంబర్3,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో గత నెల 8వ తేదీన సాయంత్రం సమయంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు గజ్జరం గ్రామానికి చెందిన గన్నిన. నరసమాంబ అనే వృద్ధ మహిళను బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారుగొలుసు,సూత్రాలను దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొవ్వూరు డి.ఎస్.పి దేవకుమార్, సీఐ విజయ్ బాబు ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తాళ్లపూడి స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఎంతో చాకచక్యంగా నిందితులను పట్టుకుని, పోయిన సొత్తును రికవరీ చేసినిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ గజ్జరం గ్రామానికి చెందిన గన్నిన. నరసమాంబ అను మహిళ ఒంటరిగా ఉండడం గమనించిన రాజమహేంద్రవరానికి చెందిన షేక్ సుభాని జానీ, దేశగిరి గంగరాజు, వడ్డీ శరణ్ రాజు అను ముగ్గురు నిందితులు సాయంత్రం సమయంలో మీ టీవీ పనిచేయడం లేదని ఫిర్యాదు వచ్చిందని దానిని బాగు చేయడానికి వచ్చాము అని చెప్పగా మా టీవీ పని చేస్తుంది అని ఆమె అనడంతో అయితే టివి పక్కన నిలబడితే ఫోటో తీసుకుంటామని అది మా కంపెనీ వారికి చూపించాలని మాయ మాటలు చెప్పి ,ఆమెను బెదిరించి ఆమె మెడలో వున్న బంగారు గొలుసు, సూత్రాలు లాక్కొని పారిపోయారని. నవంబర్ 3 తేదీన రాబడిన విశ్వసనీయ సమాచారం ప్రకారం ఉదయం ఉదయం 10గంటల సమయంలో బల్లిపాడు గోదావరి ర్యాంపు దగ్గర ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని దొంగిలించిన సొత్తుతో పాటు దొంగతననికి వాడిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు రికవరీ చేసిన సొత్తు విలువ 3,80,000 ఉంటుందన్నారు. వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టు తరలించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు డి.ఎస్.పి దేవకుమార్ సీ.ఐ విజయ్ బాబు, ఎస్సై రామకృష్ణ,మరియు స్టేషన్ సిబ్బందిని అభినందించారు

# ఎఫ్రాయము ట్రస్ట్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, నవంబర్3,ప్రజా జ్యోతి న్యూస్** ఎఫ్రాయము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవలందిస్తున్న తాళ్లపూడి మండలం పోచవరం గ్రామాని కి చెందిన డా.బిషప్ గెడ్డం విలియమ్స్, వారి కుమారుడు ట్రస్ట్ చైర్మన్ నాని ని మరియు వారి ట్రస్ట్ సభ్యుల సేవలు అభినందనీయమని కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు మొంథా తుఫాన్ కారణంగా తాళ్లపూడి మండలం లో ఇళ్ళు పడిపోయిన వారికి ఒక్కో కుటుంబానికి సాయంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు ఇవ్వడం జరిగింది. అలాగే తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి మరియు అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి ని అందచేశారు. ట్రస్ట్ చైర్మన్ నాని మాట్లాడుతూ తన నియోజకవర్గానికి మండలానికి రానున్న రోజుల్లో తమ ట్రస్ట్ తరఫునుండిసేవలందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ హారిక గుప్తా,టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా. దుర్గారావు, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా రచ్చబండ
# కోటి సంతకాల సేకరణ చేస్తున్న .ఎమ్మెల్యే ..ఎమ్మెల్సీ



**గోపవరం నవంబర్ 3( ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు బద్వేలు నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డుభావన నగర్ పరిధిలోని నేడు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి . ఎమ్మెల్యే డాక్టర్ సుధ. ఎమ్మెల్యే మాట్లాడుతూ. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చాం. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్‌తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదు.కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే.. లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను హస్తగతం చేయడానికి కుట్ర చేస్తున్నారు. కూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది. చంద్రబాబు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి అందజేస్తాం.. సీఎం చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంది. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలని కోరుతున్నాను..అందరూ కలిసికట్టుగా ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు మరియు మున్సిపాలిటీ అబ్జర్వర్లునాగార్జున రెడ్డి,లయన్ భాస్కర్ రెడ్డి అంబవరం వైఎస్ఆర్ సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల పల్లె కేశవరెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, గోపాలస్వామి, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ సుందర్ రామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, కౌన్సిలర్లు, రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు, మాజీ డైరెక్టర్లు, పార్టీ మహిళా నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న చిన్న పారిశ్రామికవేత్తలకు
# 100 శాతం సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి






**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 03** కర్నూల్ జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి చిన్న పరిశ్రమల లబ్ధిదారులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చి కలెక్టరేట్ గేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు దీనికి అధ్యక్షతన మౌలాలి, దస్తగిరి వహించగా లబ్ధిదారులు సుబ్బరాయుడు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. మౌలాలి, దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు 100% రాయితీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపావళి రోజున ప్రకటించిన చిన్న పరిశ్రమల పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ విడుదల చేస్తామని చెప్పిన మాట ఏ మాత్రం నిలబెట్టుకోకుండా బడా పారిశ్రామికవేత్తలకు 100% రాయితీ ఇస్తూ చిన్న పారిశ్రామిక లబ్ధిదారులకు 20 శాతం మాత్రమే తమ బ్యాంకు అకౌంట్లలో వేస్తున్నారు దానిలో ఇంకా కొందరికి పూర్తిగా 20% కూడా లబ్ధిదారులకు పడకపోవడంతో లబ్ధిదారులు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు ఎన్నికల హామీలలో ప్రతి ఇంటిలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తయారు చేసే బాధ్యత నాది అని గొప్పలు తప్ప చేసింది ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది లబ్ధిదారులు ఫోర్ వీలర్స్, బస్సులు, జెసిబి లు తీసుకొని బ్యాంకులలో రాయితీలు వేయకపోవడంతో చాలామంది బ్యాంకులో కట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 100% రాయితీ కల్పించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, నాగరాజు రామకృష్ణ,చెన్నకేశవులు దాసరి రాజేష్,శివ మాధవుడు, లింగం సురేష్, నల్లమల జనార్ధన్,హరి కృష్ణ . పి నాగ తిమ్మయ్య ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన
# రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులను గుర్తించడంలో విఫలమైన వ్యవసాయ ,ఉద్యాన వన శాఖ అధికారులు
- నాగావళి నది నుండి అక్రమంగా జరుగుతున్న ఇసుక త్రవ్వకాలకు శిధిలమైన ఆర్.ఎం.బి రోడ్
- పలు గ్రామాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్ కు అడ్డుకట్ట వేయాలి



- నియోజకవర్గం లో స్పౌజ్ ఫించన్లు మంజూరు చేయాలి
- పలు సమస్యలపై కలెక్టర్ గ్రీవెన్స్ లో పిర్యాదు చేసిన నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ

**పొందూరు , ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో పలు సమస్యలపై శ్రీకాకుళం లో జరిగిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ను కలిసి ఆమదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో గల పొందూరు, ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంట రైతులు , మెట్ట ప్రాంతం లో కూరగాయల రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయం లో వ్యవసాయ ఉద్యాన వన శాఖ అధికారులు నష్టపోయిన రైతులను గుర్తించడం లో విఫలం అయ్యారని ఈ విషయం పై ప్రత్యేక దృష్టి సాధించి రైతులకు న్యాయం చేయాలి అని కోరారు. వీటితో పాటు శ్రీకాకుళం పాలకొండ రోడ్ నుండి రాగోలు దూసి, దూసిపేట, ముద్దాడ పేట, కలివరం, తొగరాం, కొత్తవలస, చిమలవలస, కొర్లకోట, బొడ్డేపల్లి పేట మీదుగా ఆమదాలవలస మున్సిపాలిటీ వరకు గల ఆర్ బి రోడ్ గడిచిన కొంత కాలంగా నాగావళి నది నుండి అక్రమంగా తవ్వుతున్న ఇసుక తవ్వకాలు వల్ల పూర్తిగా శిథిలం అయ్యిందని వెంటనే రోడ్డు పునర్నిర్మాణం చేయాలని తెలిపారు.పొందూరు మండలము వి ఆర్ గూడెం, లోలుగు ,ఆమదాలవలస మండలము చిట్టి వలస గ్రామాల్లో అక్రమ గ్రావెల్ మైనింగ్ వలన కోట్ల రూపాయిలు దోపిడీ చేస్తున్నారని, మైనింగ్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి అక్రమ మైనింగ్ ను నిలుపుదల చేయాలని కోరారు.నియోజక వర్గం లో అర్హులు అయిన వారికి పలు కొత్త పింఛన్ లు మంజూరు చేయవలసింది గా కోరడమైనది. వీటితో పాటు స్పౌజ్ పింఛన్ మంజూరు చేసి, మంజూరు ఉత్తర్వులు లబ్ధి దారులకు అందజేసి, ఇంకా డబ్బులు చెల్లించని లబ్ధి దారుకు తక్షణమే డబ్బులు చెల్లించాలని కోరారు.ఈయన తో పాటు నిద్రబంగి తవిటి రెడ్డి గారు, పైడి విజయరామారావు, సూర కిరణ్, మోహన్ చౌదరి , ముల్లు ధర్మారావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత మహిళ క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడం గర్వకారణం




**తాళ్లపూడి, నవంబర్ 3 ,ప్రజాజ్యోతి న్యూస్** మహిళా వన్డే ప్రపంచ కప్ విజేత భారత్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ విజేత హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భారత మహిళా క్రికెట్ టీమ్ సభ్యులు ఫైనల్ లో దక్షిణాఫ్రికా పై విజయం సాధించి వన్డే కప్ కైవసం చేసుకున్న సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తో కలసి కేక్ కట్ చేసి టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాలలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. క్రీడాలు శారీరక మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాల అకాడమిక్ ఇంచార్జి కె కరుణ మాట్లాడుతూ భారత మహిళా క్రికెట్ టీమ్ వరల్డ్ కప్ అందుకోవడం మహిళలందరికి గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్ధన్ రాజు, ఆలీ, వెంకట్, విజయ్, గంగారత్నం, సలోమి, సాయి, కిరణ్మయి, చంద్రమాలిక, హేమ, చంద్రిక పాల్గొన్నారు

## సమయపాలన పాటించని కమలాపురం ఎంపీడీవో సిబ్బంది



**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కమలాపురం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. కార్యాలయంలో పైస్థాయి అధికారులు సైతం సమయానికి విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉంటే క్రింది స్థాయి అధికారులు ఇష్టారీతిన గమనార్హం. కమలాపురం ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సమయపాలన పాటించకుండా సమయపాలనకు తిలోదకాలు వదిలారని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయ పనివేళల్లో అధికారులు అలాగే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని దీని మీద పై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తున్న వైసీపీ నేతలు



**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప న్యూస్జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మరింత బలం చేకూర్చేందుకు , ఈ రోజు ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల ఛైర్మెన్ సహకారంతో కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించి వారి నుండి సంతకాల సేకరణను చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, అలాగే పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధర్ రెడ్డి,నియోజకవర్గ మహిళా కౌన్సిలర్లు, మహిళా విభాగం సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, అలాగే క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ బకాయిలపై రిలే నిరాహార దీక్షలు

**- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**




**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ నుండి సుమారు 1 కోటి రూపాయల బకాయిలు మునిసిపల్ ఖజానాకు జమ చేయకపోవడం పట్ల నిరసనగా, స్థానిక వై.యస్.ఆర్.సి.పి నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నారు. 04-11-2025ఉదయం 9:30 గంటలకు,స్థలం- ప్రొద్దుటూరు మునిసిపల్ కార్యాలయం, ఈ రిలే నిరాహార దీక్షలను వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించి దీక్షలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి వై.యస్.ఆర్.సి.పి శ్రేణులు మరియు ప్రజానీకం అందరూ హాజరవ్వాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# కల్తీ మందులు నకిలీ విత్తనాలు నకిలీ ఎరువుల అమ్ముతున్న యాజమాన్యంపై,అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అగ్రికల్చర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ధర్నా

**గుంతకల్లు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** కల్తీ మందులు,నకిలీ విత్తనాలు,నకిలీ ఎరువులు అమ్ముతున్న ఫర్టిలైజర్స్ యాజమాన్యంపై మరియు అక్రమవస్తులకు పాల్పడుతున్న అగ్రికల్చర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు,రైతు సంఘం జిల్లా నాయకులు విరుపాక్షి మాట్లాడుతూ గుంతకల్లు మండలం మరియు పట్టణంలో ఫర్టిలైజర్స్ వారితో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పత్రికలు రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం,బాధాకరం,అనంతపురం జిల్లా నిత్యం కరువు కాటకాలతో ఉండే జిల్లా అందులో ప్రధానంగా గుంతకల్ మండలం అతివృష్టి అనావృష్టితో పంటలు లేక రైతులు అనేక ఆర్థిక ఇబ్బందు ల్లో ఉంటున్న పరిస్థితి వ్యవసా యానికి నాసిరకం విత్తనాలు. నాశరికం మందులు. కల్తీ ఎరువులతో పైరు సరిగ్గా రాక పంటలు పండక రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య లు చేసుకుంటున్న పరిస్థితి చూస్తేనే ఉన్నాం.వీరిని ఆదు కోవలసిన ప్రభుత్వాలు ఆదు కోకుండా కల్తీ మందులు కల్తీ ఎరువులు నకిలీవిత్తనాలతో రైతులను మోసం చేస్తున్న ఫర్టిలైజర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవలసిన అధి కారులే వారితో అక్రమ వసూ లు చేసి వారికి అండగా ఉంటు న్నారని పత్రికల్లో రావడం బాధాకరం రైతులు ఫర్టిలైజర్స్ వారితో అప్పులు చేసి ఎరువు లు మందులు తీసుకెళ్లి పంటలు పండిన,పండకపో యినా,మరీ వ్యవసాయం చేయాలంటే ఫర్టిలైజర్స్ యాజమాన్యానికి అప్పులు చెల్లిస్తే కానీ మందు లు ఎరువులు,విత్తనాలు, ఇవ్వరు ఇటువంటి రైతులను అన్న దాతలను నకిలీ విత్తనాలు నకిలీ మందులు కల్తీ ఎరువు లు ఇచ్చి రైతులను మోసం చేసి అప్పులు ఊబిలోకి దింపుతూ ఆత్మహత్యలు కు కారుకులవుతున్న ఈ ఫర్టిలైజ ర్స్ యాజమాన్యం పైన వీరికి అండగా ఉన్న అధికారులు పైన సమగ్రమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకో వాలని




సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్. కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు షబ్బీర్,సూరి, ఉల్లిగప్ప,పార్టీ సభ్యులు గోపాల్ నాయక్,బెల్డోన్ రాజు, మల్లేష్,సరస్వ తి,షాకిర, పద్మావతి, గోవిందమ్మ, రవి, నాగరాజు,సుబ్బు, మరియు రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఒక ఎకరాకు 10 క్వింటాళ్లు సీసీఐ వారు కొనుగోలు చేస్తారు ఏవో శివశంకర్



**ఏమ్మిగనూరు నవంబర్ 03(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలో వ్యవసాయ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మహమ్మద్ ఖాద్రి, సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు శివశంకర్ మండల వ్యవసాయ అధికారి ఎమ్మిగనూరు డివిజన్లో మరియు ఎమ్మిగనూరు మండలంలో ప్రత్తి పంట వేసిన ప్రతి రైతు కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వారు ప్రత్తి ని కొనుగోలు చేస్తున్నారు, కావున మీ రైతు సేవా కేంద్రాల్లో వెళ్లి సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత కపస్ కిసాన్ యాప్ లో మీ డీటెయిల్స్ అన్ని వస్తాయి ముందుగా రైతులు 7 రోజులు వరకే స్లాట్ బుకింగ్ చేయడానికి ఆస్కారం ఉంది , తర్వాత మరల 7 రోజులకు మిగతా రోజులు స్లాట్ బుక్ చేయవచ్చు, రైతులందరూ ఆందోళన చెందవద్దు మొదటి విడతలో 6 క్వింటాళ్లు మాత్రమే ఒక ఎకరాకు రైతుకు సీసీఐ వారు కొనుగోలు చేస్తారు రెండవ విడతలో 4 క్వింటాళ్లు మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేస్తారు మొదటి విడతలో 10 క్వింటాళ్లు కొనుగోలు చేయరు రైతులందరూ గమనించగలరు,పంట వేసిన ప్రతి రైతు కూడా సీసీఐ వారు కొనుగోలు చేస్తారని తెలిపారు.

## ప్రజా అర్జీలకు శాశ్వత పరిష్కారం ఎస్పీ ఆదేశాలు



**బాపట్ల నవంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి వచ్చిన 83 అర్జీలను స్వీకరించిన ఎస్పీ, వాటిని చట్ట పరిధిలో నిర్ణీత గడువులో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావృత అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని, మహిళలు, వృద్ధుల ఫిర్యాదులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్ పీజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుసెల్ తదితరులు పాల్గొన్నారు

## బస్సు ప్రమాదాల నివారణలో పాలకులు విఫలం.






**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు నవంబర్ 03** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వరస బస్సు ప్రమాదాలు జరగడం బాధాకరమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వనుముల్లయ్య, సమాచార హక్కు పరిరక్షణ సంస్థ అధ్యక్షులు జయన్న లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం దగ్గర విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తిరుపతిలో బస్సు దగ్ధం మరవకముందే, కర్నూలు చిన్నటేకూరు దగ్గర బస్సు ప్రమాదం జరిగింది అని, తెలంగాణ లో నీ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జా గ్రామం పరిధిలో జరిగిన బస్సు ప్రమాదంలో 24 మంది చనిపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీ గురజాల రామలింగేశ్వర స్వామి దేవాలయం గోపురం నిర్మాణానికి దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బీవీ



**నందవరం నవంబర్ 03 (ప్రజా జ్యోతి ):** మండలం పరిధిలోని గురజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంను దర్శించుకొని, ప్రత్యక పూజలు చేసిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. అనంతరం దేవాలయ అభివృద్ధి విషయమై అధికారులతో కలిసి దేవస్థానాన్ని పరిశీలించి, గోపురాల నిర్మాణం, ఆలయ కాంపౌండ్ వాల్ మరియు ముఖద్వారం నిర్మాణం, ఆలయ చరిత్ర మరియు విశిష్టతను ప్రజలకు వివరించే విధంగా ప్లకార్డుల ప్రదర్శన, ధ్వజస్తంభం పూణ నిర్మాణం, ఆలయ రంగులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఈ కార్యక్రమంలో వంటి అంశాలను పరిశీలించి, వాటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను ఎమ్మెల్యే బీవీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచపురం కాశీం వలి, గురజాల శివారెడ్డి,సత్య రెడ్డి చిన్న రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయికి ప్రత్యేక పూజలు....



**బుచ్చిరెడ్డిపాలెం నవంబర్ 3 ( ప్రజా జ్యోతి న్యూస్)** కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా సాయంత్రం ప్రదోష కాలమందు శ్రీ స్వామివారి అధికార రాతి నందీశ్వరునికి ఆలయ అర్చకులు వేద పండితుల మంత్రాచ్చారణతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఏకాదశ ద్రవ్యాలతో ప్రత్యేక పుష్పాలంకరణతో ప్రదోషకాల వృషభార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక కార్యక్రమాన్ని తిలకించారు. గూడూరు వాస్తవ్యులు శ్రీ జిల్లా చంద్రశేఖర్ శ్రీమతి సుహాసిని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి , సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి , పాలక మండలి సభ్యులు భక్తులకు దర్శన క్యూలైన్లు, ఉచిత ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి , సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి , పాలక మండలి సభ్యులు శ్రీ మతి పొన్నత్తూరు సుమలత , శ్రీమతి జొన్నలగడ్డ వరలక్ష్మి , శ్రీమతి పాలూరు చాముండేశ్వరి , శ్రీ ముంగర సుధాకర్ , శ్రీమతి రామాయణం సుధారాణి , ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పాలాభిషేకములు అమ్మవారికి నవావరణ పూజలు జరిపించారు. సాయంత్రం చిన్న వెండి నంది వాహనం పై శ్రీ స్వామి వారు పల్లకి సేవ ప్రాకారోత్సవం లో భక్తులకు దర్శనమిచ్చారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**చేసిన సొసైటీ అధ్యక్షులు నామా.కొండబాబు**



**తాళ్లపూడి ,నవంబర్3, ప్రజాజ్యోతి న్యూస్** మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులకు తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామా. వెంకట సుబ్బారావు (కొండబాబు )నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తుఫాన్ ప్రభావంతో వారి జీవనోపాధి అయిన వేట నిషేధం కారణంగా ప్రభుత్వం వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉన్న 25 మంది మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులుసిద్దన రాధాకృష్ణ , తిరుమలశెట్టి. సత్యనారాయణ , రంగారావు, ప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు

## గంజాయి రవాణాపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

**పూరీ,తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో సోదాలు 2 కేజీల గంజాయి స్వాధీనం**




**బాపట్ల నవంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్.బి,2 ఇన్స్పెక్టర్ ఎం. రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పూరీతిరుపతి ఎక్స్‌ప్రెస్ రైల్లో సోదాలు నిర్వహించారు.బాపట్ల నుండి చీరాల రైల్వే స్టేషన్ వరకు జిఆర్పి, ఆర్‌పీఎఫ్, ఈగిల్ సెల్ సిబ్బంది కలిసి నిర్వహించిన ఈ జాయింట్ ఆపరేషన్‌లో రైల్వే బోగీలలోని లగేజీలను జాగిలాలతో శోధించగా, 2 కేజీల గంజాయి ప్యాకెట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో మాదకద్రవ్యాల రవాణాపై పోలీసులు నిరంతర నిఘా ఉంచుతున్నారని తెలిపారు. అక్రమంగా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భక్త కనకదాస 9 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ కళ్యాణ దుర్గం..



హిందూపురం రోడ్డు.. బైపాస్ సర్కిల్ నందు ఈనెల 9న చేపట్టనున్నట్లు జిల్లా కురువ కురబ మాదారి కురువ సెక్రటరీ శివ నారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ కురబ మదారి కురువ మదాసి కురువ జిల్లా గౌరవ అధ్యక్షులు ఫారెస్ట్ రామచంద్రయ్య , ఆర్టీసీ నారాయణ, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి కురువ కళ్ళే శివ నారాయణ, జిల్లా ట్రెజరీ ఎంకే మహేంద్ర, ఏపీ కురువ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రేమట శేఖర్ ,వెంకటకృష్ణ,నగర కమిటీ అధ్యక్షులు శాంతి సీడ్స్ మద్దిలేటి, నగరగౌరవ అధ్యక్షులు రామలింగన్న, లోకరాజు, బి కే రవి, పెద్ద బాలరాజు, సదాశివుడు, భూపతి, శివుడు, చిన్న గిద్దయ్య సంఘ నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విశిష్ట అతిథులుగా మంత్రి లోకేష్ హాజరుకానున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ల ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గొరవయ్యల నృత్య ప్రదర్శన, డోలు వాయిద్యముల, చెక్కభజన, కోలాటం, కేరళ వారిచే నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకర్షణ అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి కురువ కురబ మదారి కురువ మదాసి కురువ అనుబంధ సంఘాల నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పై అవినీతికి పాల్పడుతున్నాడంటూ స్పందన లో ఫిర్యాదు



**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామాజీ ఇమ్మానియేల్ సుధాకర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు. పంచాయతీ లేదా ప్రభుత్వ ఆస్తులను గండి కొడుతున్నాడ ని అతనిపై విచారణ జరిపించాలని డిమాండ్. ఒంటిమిట్ట పంచాయతీలో పనిచేస్తున్న ఓ బాధితుడి జీతభత్యాలు ఇవ్వని పంచాయతీ కార్యదర్శి సుధాకర్. శాఖాపరమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పరిష్కార వేదికను ఆశ్రయించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామాజీ ఇమ్మానుయేల్. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ భావన సమీక్ష



**బాపట్ల నవంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల అర్జీల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం కావాలని జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె మాట్లాడారు. ప్రజల విజ్ఞాపనలపై అధికారులు సత్వర స్పందన చూపి ఫలితాలు సాధించాలని సూచించారు.తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను తక్షణం అందజేయాలన్నారు, బాధితులకు సహాయాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. కౌలు రైతుల సమస్యలపై స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.పెన్షన్ పంపిణీలో సమర్థత చూపిన ద్రవిడ కాలనీ సచివాలయ సిబ్బంది చిమట వెన్నెలను జ్ఞాపికతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా పీడీ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో వైభవంగా దీపదాన కార్యక్రమం.........



**చాగలమర్రి , నవంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామంలో రామాలయంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో కార్తీకమాసం సందర్భంగా రెండవ సోమవారం సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న మాతాజీ శంకుతల ఆధ్వర్యములో హిందూ ధార్మిక శ్లోకములు నేర్పిస్తూ చిన్నారులకు , పిల్లలకు విద్యాబోధన చేస్తున్న బాల వికాస కేంద్రంలో దీపదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షరాబు శంకరాచారి సతీమణి శకుంతల కుమారుడు జయకృష్ణచారి కుమార్తెలు హర్షిత , నందనచారి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో అడవి పందుల బెడద నుండి పంటలకు రక్షణ కల్పించండి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్




**రాయచోటి నవంబర్ 03 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో అడవి పందుల బెడద నుండి రైతులు సాగుచేసిన పంటలకు రక్షణ కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం అయన ఏపీ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి, తమ్మళ్ళపల్లి,రాయచోటి ప్రాంతాలలో రైతులు సాగుచేసిన పంటలపై రాత్రి సమయాలలో దాడులు చేస్తూ పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి,రామాపురం,వీరబల్లి,సుండుపల్లె మండలాలలో రైతులు సాగు చేసిన వరి పంట,వెరుసెనగ పంటలను నష్టం చేస్తున్నాయని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా అడవి పందులు బారి నుండి రక్షణ కల్పించాలంటూ ఫారెస్ట్ అధికారులకు విన్నవించినా ఫారెస్ట్ అధికారులు స్పందించక పోవడంతో రైతులు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతుల పంట నష్టంపై సంబందిత అధికారులు ఆయా మండలాలలో సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలోని రైతులు ఒక వైపున కరువుతో మరొక వైపున అకాల వర్షాలతో సాగు చేసి పంట కూడా నష్టపోతున్నారన్నారు.ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు.ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ రైతుకు కావలసిన విత్తనాలు గాని, మందులు కానీ ఇంతవరకు చేకూరడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 90 శాతం సబ్సిడీతో విత్తనాలు,మందులు రైతులకు అందించేందుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# జోగి రమేష్ గారిపై అరెస్ట్ పూర్తిగా అక్రమం

కాశిబుగ్గ తొక్కిస్తాలా డైవర్షన్ కోసం ఈ కేసులు
ఇది కక్ష సాధింపు కాకపోతే ఇంకేమంటారు
వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్





**రాయచోటి నవంబర్ 03 ప్రజా జ్యోతి** ప్రభుత్వ వైఫల్యం తోనే కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట..9 మంది భక్తుల దుర్మరణం.దీని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే తాజాగా డైవర్షన్ డ్రామా. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. జోగి రమేష్ అక్రమ అరెస్టు.పచ్చ మాఫియా దందా.. అందుకే సిట్ అండ.జోగి రమేష్ అరెస్ట్ ముమ్మాటికి అక్రమమే.నకిలీ మద్యం తయారీ, సరఫరా, అమ్మేది అంతా టిడిపి వారే బురద జల్లేది.. అరెస్టు చేసేది మాత్రం వైసిపి వాళ్ళనా.చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్.చంద్రబాబు ప్రభుత్వ తీరుపై ప్రజల్లో విస్తృతంగా చర్చ.బీసీల ఎదుగుదల ఓర్చుకోలేకే.ప్రైవేటు పేరుతో పలాయనం.భక్తుల భద్రతపై బట్టబయలైన ప్రభుత్వ వైఫల్యం.అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే.కర్షకుడు పై బాబు సర్కారు కర్కశం.బీసీలపై కూటమి ప్రభుత్వం కుట్ర.బీసీలపై అక్రమ కేసులు బనాయించి కక్ష పూరిత అక్రమ అరెస్టులు. జోగి రమేష్ గారు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రమాణం చేసిన సవాల్‌పై ఇప్పటికీ స్పందించని టీడీపీ నేతలు.ఇది స్పష్టంగా రాజకీయ ప్రతీకారం అని ప్రజలు గ్రహిస్తున్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం జోగి రమేష్ కుటుంబాన్ని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇబ్బంది పెట్టడం.తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు చేసి లేని లిక్కర్ స్కామ్‌లు సృష్టిస్తున్నారు.కల్తీ మద్యం తయారు చేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో, ప్రజా క్షేత్రంలో చెడ్డ పేరు రావడంతో ఆ బురదను వైయస్సార్‌సీపీపై వేయడానికి కుట్ర చేస్తున్నారు.జోగి రమేష్ గారు సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అది విచారణకు రాకముందే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ దురుద్దేశాన్ని బట్టబయలు .చేస్తోంది. కాశిబుగ్గ ఆలయ తొక్కిసలాటలో ప్రజల ప్రాణనష్టం,మోంథా తుపాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం ఇవన్నీ మర్చిపోయేలా డైవర్షన్ సృష్టించేందుకే ఈ అరెస్ట్!కల్తీ మద్యం కేసులో పక్కా ఆధారాలు ఉన్నా టీడీపీ నాయకులపై చర్య లేదు.కేవలం ప్రతీకారం కోసం జోగి రమేష్ గారిని అరెస్ట్ చేశారు.ప్రజలతో కలిసి కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతాం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. మేధావుల సంఘం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్. ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపన్న సంజీవయ్య. ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా లాడ్జీల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**నవంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని లాడ్జీలు మరియు ధాబాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను పరిశీలించిన పోలీస్ అధికారులు. లాడ్జీల్లోనీ కార్యకలాపాలపై నిఘా. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరా/ వినియోగం అరికట్టుట. రికార్డులు నిర్వహణ మరియు సీసీటీవీ కెమెరాలు పనితీరు పరిశీలన. గెస్టుల వివరాలు మరియు వారు లాడ్జిలో బసచేయుటకు గల కారణాలపై ఆరా. లాడ్జీల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులు మరియు అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా పరిశీలిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహిస్తున్నారా...?సీసీటీవీ కెమెరాల





నిర్వహణ సరిగా ఉన్నదా...? అని ఆరా తీసి,సరైన గుర్తింపు కార్డులు/ఆధారాలు ఉన్నవారికి మాత్రమే రూములను ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎవరికీ రూముల ఇవ్వరాదని,లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. లాడ్జిల్లో బస చేసిన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్నీ పోలీసుల వారికి అందించాలని, డార్మిటరీస్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా లాడ్జీల నిర్వాహకులకు పోలీసు అధికారులు హెచ్చరించారు. ధాబాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దాబా నిర్వాహకులను హెచ్చరించారు.

# కార్తీక పౌర్ణమి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ గారు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పరిసరాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా (05.11.2025) జరగబోయే గిరి ప్రదర్శనకు సంబంధించి భద్రతా, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.భక్తుల రాకపోకల సౌలభ్యం కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, సైన్‌బోర్డులు, ప్రసార వ్యవస్థ, సేవా దళాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. ఫైర్ సర్వీస్, అంబులెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. భక్తులు శాంతియుతంగా గిరి ప్రదర్శనలో పాల్గొని, పోలీసు సూచనలు పాటించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.





## జిల్లాలో పలు సమస్యలపై గ్రీవెన్స్ లో పిర్యాదు

– సమస్యలకు పరిష్కారం కల్పించాలంటూ పిర్యాదు చేసిన సోషల్ సర్వీస్ వర్కర్ రెడ్డి కృష్ణారావు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలోని పలు ప్రధాన సమస్యలకు పరిష్కారం కోరుతూ పొందూరు మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన సోషల్ సర్వీస్ వర్కర్ రెడ్డి కృష్ణారావు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు. రెడ్డిపేట గ్రామంలో విద్యుత్ పోల్స్ మరమ్మత్తులు , ఏబీ స్విచ్ ఎల్. సి , సంతకవిటి రోడ్డు గ్రామం వద్ద రెల్లిగడ్డ పై కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. వీటితో పాటు గుర్రాల పాలెం వద్ద అధపాక గెడ్డ కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయాలని సరైన బ్రిడ్జి నిర్మాణం లేక విద్యార్థులు , వృద్ధులు ,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. త్వరలోనే ఆయా సమస్యలకు పరిష్కారం కల్పిస్తామని అధికారులు తెలియజేశారు.

## ఉమా రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

– రెండవ సోమవారం ఆలయానికి పోటెత్తిన భక్తులు

– ప్రత్యేక అభిషేకాలు ,పూజలు నిర్వహించిన ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రెండవ కార్తీక సోమవారాన్ని పురష్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ వేకువజామున నుండి వేద మంత్రాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు , పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేరుకుని ,కొలనులో దీపాలను వెలిగించి వదిలారు. అనంతరం స్వామి వారి దర్శనం చేసుకున్నారు. దీంతో ఓం నమః శివాయ అనే నామస్మరణ తో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## భర్త మృతిపై భార్య అనుమానం





**అన్నమయ్య జిల్లా నవంబర్ 3 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలం దేవరపల్లికి చెందిన ఆంజనేయుల భార్య శ్రీదేవి తన భర్త మరణంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె రాయచోటిలోని జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారంతాను అనారోగ్యంతో కువైట్ నుంచి భారత్‌కు బయలుదేరిన సమయంలో భర్త మృతి చెందినట్లు సమాచారం అందిందని చెప్పారు. భర్త మృతదేహాన్ని చూడనివ్వకుండా తనను, తన కూతురిని కొట్టి తరిమేశారని ఆమె ఆరోపించారు.భర్త మరణంపై అనుమానం ఉందని, నిజానిజాలు వెలుగులోకి రావాలంటే పోస్ట్‌మార్టం నిర్వహించాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

## వైకాపా కార్యకర్తను వైకాపా నియోజకవర్గ నాయకులు గాదిలింగేశ్వర బాబు





**గుంతకల్లు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 22వార్డ్ నందు అనారోగ్యంతో బాధపడుతున్న వైస్సార్సీపీ కార్యకర్త బోయ అంజి ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని దేవుని కోరుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం యువ నాయకుడు ఎన్.గాదిలింగే శ్వర బాబు ( చిన్న బాబు).

## నేడు మండలంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పర్యటన




**దువ్వూరు నవంబర్ 03 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండలంలో మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, అక్కడే ఉండే రైతులతో మాట్లాడనున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఉదయం 9.30 గంటలకు దువ్వూరు నుంచి బయలుదేరి మండలంలోని గుట్ట కింద గ్రామాలలో మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్నారు. ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని తెలిపారు.

## ప్రజా సంకల్ప వేదిక రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన మోటపోతుల శివకుమార్



**బద్వేల్ నవంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజా సంకల్ప వేదిక రాయలసీమ జిల్లాల ఇన్చార్జిగా మోటపోతుల శివకుమార్ బాధ్యతలు స్వీకరించినట్లు సోమవారం వారు తెలిపారు, కడప జిల్లా నగరంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోటపోతుల శివకుమార్ మాట్లాడుతూ. రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ గా నా మీద నమ్మకంతో అదనపు బాధ్యతలు అప్పగించిన ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయి రెడ్డి,కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన నమ్మకానికి గుర్తుగా ప్రజా సంకల్ప వేదిక సిద్ధాంతాలను, గౌరవిస్తూ. సంస్థ ఆశయాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరిని కలుపుకొని వారికి చట్టాలపై అవగాహన కల్పించి రాయలసీమ మరియు రాష్ట్ర స్థాయి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాని వారు తెలిపారు.

## గోండు గిరిజన మహిళగా రష్మిక మందన్నా





కన్నడ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం మైసా ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. రష్మిక మందన్నా టీం అధికారికంగా షూటింగ్ మొదలు పెట్టేసినట్టు తాజాగా వార్త తెరపైకి వచ్చింది. కేరళలోని అథిరప్పిల్లీలో అధికారికంగా నేడు షూటింగ్ మొదలైనట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందట. ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో మెస్మరైజ్ చేయబోతున్నట్టు ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో ఇరగదీసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా మైసా సినిమాలో ఎలా మెప్పించబోతున్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. రష్మిక మందన్నా సినిమాలో తారక్ పొన్నప్ప నటించడం ఇది రెండోసారి. ఈ మూవీకి ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని సమాచారం.



## రమ్యకృష్ణని ఇలా ఎప్పుడూ చూడలేదు!

రమ్యకృష్ణ పేరు చెప్పగానే ఇప్పటి జనరేషన్‌కి అయితే శివగామి పాత్ర గుర్తొస్తుంది. ఎందుకంటే 'బాహుబలి'లో ప్రభాస్, రానానే కాదు రమ్యకృష్ణ తన యాక్టింగ్‌తో చూపించిన డామినేషన్.. ఈమె సెకండ్ ఇన్నింగ్స్‌కి మంచి పునాది వేసింది. ఇప్పటికీ వరస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న రమ్యకృష్ణ.. మునుపెన్నడూ లేని విధంగా ఓ దెయ్యం సినిమా కోసం కనిపించనుంది. ఆ లుక్స్ ఇప్పుడు తెగ వైరల్ అయిపోతున్నాయి. గత కొన్నాళ్లుగా సినిమాలైతే చేస్తున్నాడు గానీ ఒక్క హిట్ కూడా కొట్టలేకపోతున్న డైరెక్టర్ రాంగోపాల్ వర్మ.. ప్రస్తుతం 'పోలీస్ స్టేషన్ మైన్ భూత్' అనే హారర్ మూవీ తీస్తున్నాడు. మనోజ్ బాజ్‌పాయ్ పోలీస్‌గా చేస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం ఈ చిత్రం గురించి చెప్పిన ఆర్జీవీ.. ఓ డాన్ చనిపోయి దెయ్యమవుతాడని, తర్వాత పోలీసులని ఎలా ఇబ్బంది పెట్టాడనేది కాన్సెప్ట్ అని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తోందని, ఆమె లుక్ ఇదేనంటూ ఆర్జీవీ రెండు ఫొటోలని పోస్ట్ చేశాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మాసీగా కనిపించింది. చేతిలో సిగరెట్, ముఖంపై బొట్లు, జీన్స్ ప్యాంట్ ఇలా టామ్ బాయ్ తరహాలో కనిపించింది. అయితే ఈమెది దెయ్యం పాత్ర కాదని ఆర్జీవీ క్లారిటీ ఇచ్చాడు. రీసెంట్‌గానే 'బాహుబలి' మూవీ ఎపిక్ పేరిట రిలీజైంది. దీంతో ఆ మూవీ లవర్స్.. మా శివగామిని ఇలా మార్చేశారేంటి? అని మాట్లాడుకుంటున్నారు.



## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమాపై తప్పుడు ప్రచారం

జూనియర్ ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై ఈ మధ్య చాలా రూమర్స్ వస్తూనే ఉన్నాయి. మూవీ షూటింగ్ ఆగిపోయిందని కొద్దిరోజులుగా ప్రచారం అయింది. అయితే, ఈ మూవీ రెండు భాగాలుగా రానుందని సోషల్‌మీడియాలో కొత్త ప్రచారం తెరపైకి తీసుకొచ్చారు. 'డ్రాగన్' పేరుతో తెరకెక్కుతున్న ఈ మూవీని మొదట ఒకే భాగంగా నిర్మించాలని మేకర్స్ అనుకున్నారట.. కానీ, రన్ టైమ్ ఎక్కువ రావడంతో రెండు పార్ట్స్‌గా విడుదల చేసేందుకు వారు ప్లాన్ చేసినట్టు ప్రచారం జరిగింది. అయితే, అందులో ఎలాంటి నిజం లేదని ప్రశాంత్ నీల్ టీమ్ తాజాగా ఒక పోస్ట్ చేసింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే కేజీఎఫ్ చిత్రాలను రెండు భాగాలుగా నిర్మించి భారీ విజయాన్ని అందుకున్నారు. సలార్ మూవీని కూడ రెండు పార్ట్స్‌గా విడుదల చేస్తామని తెలిపారు. ఇదే క్రమలో తారక్ సినిమాను కూడా సీక్వెల్ ప్లాన్ చేసే పనిలో ఉన్నారని ఒక వార్త ట్రెండ్ అయింది. అయితే, తాజాగా ప్రశాంత్ నీల్ టీమ్ ఖండించింది. '



## చిరు సినిమాలో వెంకీ పాత్ర ఇదే.. మెగాస్టార్‌తో కలిసి ఓ రేంజ్‌లో సందడి

మెగాస్టార్ చిరంజీవి విక్టరీ వెంకటేష్ కలయికలో భారీ ఎంటర్టైనర్ రానుందనే వార్తతో టాలీవుడ్ అభిమానుల్లో జోష్ మొదలైంది. ఈ ఇద్దరు స్టార్ హీరోలు కలిసి తెరపై కనిపించబోతున్న చిత్రం "మన శంకర వర ప్రసాద్ గారు". ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం తెలుగు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా కూడా మారింది. ఈ చిత్రానికి హిట్ చిత్రాల దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్, పాజిటివ్ ఎనర్జీతో నిండిన కథలను చెప్పడంలో దిట్ట అయిన ఆయన, ఈసారి చిరంజీవి - వెంకటేష్‌ల కలయికను మరింత స్పెషల్‌గా మలచబోతున్నారని సమాచారం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, వెంకటేష్ ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. అయితే అది సాధారణ పాత్ర కాదు. ఆయన పాత్రలో వినోదంతో పాటు కథను కీలక మలుపు తిప్పే ఎమోషనల్ ఎడ్జ్ కూడా ఉంటుందట. ఆయన ఎంట్రీ తర్వాత సినిమా నరేషన్ మరింత ఉత్సాహంగా మారుతుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి, వెంకటేష్ కలిసి నటించిన కొన్ని సన్నివేశాలు ఇప్పటికే షూట్ పూర్తయ్యాయి. వాటిలో ఒక పాటను కూడా చిత్రీకరించారు. ఆ పాట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని టీమ్ విశ్వాసం. మెగాస్టార్ మాస్ అటిట్యూడ్, వెంకటేష్ కూల్ కామెడీ, అనిల్ రావిపూడి ప్రత్యేక నేరేషన్ స్టైల్ కలగలిపి ఈ సినిమా పూర్తి ప్యాకేజీ ఎంటర్టైనర్‌గా రానుందని తెలుస్తోంది. చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్స్‌లో వేగంగా జరుగుతోంది. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునేలా భావోద్వేగాలు, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్ మేళవింపుతో స్క్రిప్ట్ రూపొందించబడిందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి %–% విక్టరీ వెంకటేష్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం టాలీవుడ్‌లో అత్యంత పెద్ద మల్టీస్టారర్‌గా నిలవనుంది. అభిమానుల అంచనాల ప్రకారం, "మన శంకర వర ప్రసాద్ గారు" వచ్చే ఏడాది బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాకి పోటీగా పలు చిత్రాలు విడుదల అవుతున్నా, అందరి దృష్టి ఈ మూవీపైనే ఉంది.

## నాని తల్లిగా సోనాలి కులకర్ణి

### ది ప్యారడైజ్ టీం కొత్త వార్త ఇదే..!



దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్ ఈ చిత్రంలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రం నుంచి ఆసక్తికర అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు నాని. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మేకర్స్ అధికారికంగా బర్త్ డే విషెస్ తెలియజేస్తూ స్పెషల్ విషెస్ తెలియజేశారు. ఈ చిత్రంలో సోనాలి కులకర్ణి నాని తల్లిగా కనిపించనుంది. రా స్టేట్‌మెంట్ గ్లింప్స్‌లో లో ఆమె వాయిస్ ఇంటర్‌నెట్‌లో సంచలనం సృష్టించింది. సినిమాలో ఆమె నటన సెన్సేషన్ సృష్టించడం ఖాయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పూణేకు చెందిన సోనాలి కులకర్ణి తెలుగులో నటిస్తోన్న తొలి సినిమా ఇదే. మరాఠీ, హిందీ, గుజరాతీ, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో పలు సినిమాలు చేసింది సోనాలి కులకర్ణి. మరి శ్రీకాంత్ ఓదెల ఈ సీనియర్ నటిని సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కిల్ యాక్టర్ రాఘవ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో కావడం, మరోవైపు నాని–అనిరుధ్ కాంబోలో జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత వస్తున్న సినిమా అవడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com